తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప
: fb.com/vaartha Digital
Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 10+4 వెల: 6.50




INDOSOL™
Indosol Solar Pvt. Ltd.
A Subsidiary of
SHIRDI SAI ELECTRICALS LTD.
Corporate office: Galaxy by Auro Realty, 16th Floor, A Wing, Opp: IKEA, Rayadurgam, HYDERABAD - 500081, TELANGANA
Email : contact@indosolsolar.com Contact : 091547 13338 www.indosolsolar.com

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప

: fb.com/vaartha Digital

Published from Kadapa, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 10+4 వెల: 6.50


రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు 6లో

కృష్ణాబోర్డుకు ఎపి జలవనరుల శాఖ లేఖ

# నేరస్తులకు ఎపిలో చోటులేదు



మంగళవారం కడపలో జరిగిన టిడిపి మహానాడుకు అసంఖ్యాకంగా హాజరైన అభిమానులు




## అధికార వేడుకగా ఎన్టీఆర్ జయంతి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా ఎన్టీఆర్ జయంతిని ప్రకటించింది. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ 1983లో తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.1982 టిడిపి పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారం లోకి వచ్చారు.1984,1985 ఏదాడుల్లో ఆయన ఏపీ ముఖ్యమంత్రిగా చేసారు.1994 నుంచి 1995 వరకు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పనిచేసారు.400 చిత్రాల్లో ఆయన కథానాయకునిగా నటించారు. ఆయన పౌరాణిక చిత్రాలను హేతువాద ఆలోచన విధానంలో నిర్మించి ప్రసిద్ధులయ్యారు. చరణదాసిచిత్రంలో తొలిసారి రామునిగానటించిన రామారావు లవకుశతో ఆయన రాముని పాత్రలో ఉన్న చిత్రాలను పూజించే స్థితికి ఎదిగారు. రామారావు జయంతి రాష్ట్రం ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది.



## నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

### కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి 'జిందాల్' ముందుకొచ్చింది : మంత్రి లోకేష్

**కడప మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నగరం వేదికగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల జరుగు మహానాడు ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం టిడిపి జాతీయ అధ్యక్షుని హోదాలో చంద్రబాబు ఆరంభ ఉపన్యాసం చేశారు. అనంతరం మంత్రి లోకేష్ కీలక ప్రసంగం చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీసాక్షిగా తల్లులను అవమానించారు. మేము జగన్ కుటుంబాన్ని ఒక్క >>6

## అవినీతిపై పోరాడిన పార్టీ టిడిపి

### పెద్దనోట్లను రద్దు చేయడం అవసరం

### పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించాం

### సీమను హార్టీకల్చర్ హబ్‌గా చేస్తాం

### కడప మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు

**కడప మే 27, ప్రభాతవార్త బ్యూరో:** గత ఏడాది అధికారం చేపట్టాక తెలుగుదేశం పార్టీ మొదటగా కడపలో తలపెట్టిన మహానాడు గురువారం కడప గడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ అతిరద మహారధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర నేతలు హాజరు కాగా మొదటి రోజు సభ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందన్న వారి పనిఅయిపోయిందే తప్ప తమపార్టీ జెండా రెపరెపలాడుతూనే ఉందన్నారు. గత ఎన్నికల్లో బిజెపి, జనసేన పార్టీలతో కలిసి ఘన విజయాన్ని అందుకున్నామని చెప్పారు. అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. హంద్రీనావా ఈ ఏడాదిలో పూర్తి చేయడంతోపాటు పోలవరం బనకచర్ల ప్రాజెక్టును పూర్తి చేసి సీమకు సాగునీరు అందించి ఇక్కడి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి ప్రతి ఏడాది మూడు విడతల్లో రైతులకు అన్నదాత సుఖీభవ కింద జమ చేస్తామని తెలిపారు. >>6



## రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

### కావలిదాకా విస్తరణ

### రెండు, మూడు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. తొలుత అండమాన్‌కు వచ్చిన రుతుపవనాలు కేరళను తాకాయి. అనూహ్యంగా రాయలసీమ ప్రాంతంలోకి 16గంటల ముందుప్రవేశించాయి. వాతావరణ శాఖ అంచనాలకు భిన్నంగా 10 రోజుల ముందే తొలకరి పలకరించడంపైసర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రుతుపవనాలు సీమలో ఎక్కువ ప్రాంతాలు, దక్షిణ కోస్తాలో కావలి వరకూ విస్తరించాయి. సాధారణంగా జూన్ ఐదో తేదీ నాటికి రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉంది. అయితే ఈఏ దాది అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అనుకూల వాతావరణం నెలకొనడంతో పదిరోజుల ముందుగానే వచ్చాయి. గత ఏడాది జూన్ రెండో తేదీన రాయలసీమ, దక్షిణ కోస్తాలోకి రుతుపవ >>6




## ఎపికి ఒకరు తెలంగాణకు ముగ్గురు హైకోర్టు జడ్జిల బదలీ

### 'సుప్రీం' కొలీజియం సిఫారసు

**న్యూఢిల్లీ, మే27:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదలీకి సుప్రీంకోర్టు కొలీ జియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదలీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం మంగళవారం ప్రతిపాదించింది.

మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఎపి హైకోర్టుకు బదలీ చేసేం దుకు కొలీజియం ప్రతిపాదించింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి.సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదలీచేయాలని, తెలంగాణ >>6

## థియేటర్ల తీరు మారాలి



### ప్రేక్షకులకు మెరుగైన సేవలందించాలి

### టికెట్ ధరల పెంపు సంప్రదింపులు ఇక ఛాంబర్‌ద్వారానే

### రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలనే నా తపన

### 'బంద్' వెనుక జనసేన నేతలుంటే వారిపైనా చర్య

### - డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని స్పష్టంచేశారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరలపెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేష్, ఇతర అధికారులతో ఆయన సినిమా రంగానికి సంబంధించి వర్చువల్‌గాను.అందుబాటులతో ఉన్న అధికారులతో సమాలోచన చేసారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉపముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమాహాళ్ల నిర్వహణ విషయం కావచ్చు.. ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణనుపకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని... ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు. తానె వ్వరిని బెదిరించను, ఉన్నదున్నట్లుగా చెబుతానన్నారు. ఎపిలో చలనచిత్రపరిశ్రమ బాగుండాలని, ఇక్కడే షూటింగులు జరిగే పరిస్థితులుండాలన్నదే తమ ప్రభుత్వ తపన అన్నారు.తన మాటల్లో ఆవేదన తప్ప బెదిరింపులు,అదిరింపులు ఉండవన్నారు. అలాచేయడంవలన ప్రయో >>6

## మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిపై సిఐడి కేసు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత ఆళ్ల రామకృష్ణరెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసింది.తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్లపై సిఐడి పోలీసులు విచారణానంతరం కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం.ఈ దాడి కేసులో ఆళ్ల పేరును 127వ ముద్దాయిగా సిఐడి పోలీసులు చేర్చారు.ఆళ్లతో ఇదే కేసులో మరి కొందరిని అరెస్ట్‌కు సిఐడి రంగం సిద్ధం చేసింది.. ఇప్పటికే వైఎస్సార్సీనుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన కొందరు కార్పొరేటర్లు, నేతలు కార్యకర్తలను కూడా అరెస్టు చేసేందుకు సిద్ధం చెయ్యాలనీ రాష్ట్ర టిడిపి నేతలు సిఐడి అధికారులనుకోరినట్లు సమాచారం.

## లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేట గ్రామంలో దళితుల హత్య కేసులో విచారణపై హైకోర్టు జూన్ 16 వరకు స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. సాక్షులకు అవకాశం ఇవ్వకుండా లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టు హడావుడిగా విచారణను మూసివేయడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణిం చింది. సహేతుమైన సమయం >>6

## కాలు దువ్వితే బుద్ధిచెబుతాం



### పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోదీ

### దాయాది కదలికలు అనుమానాస్పదంగానే ఉన్నాయి

### పదేళ్లలో 11 నుంచి 4వ స్థానానికి వచ్చాం

**గాంధీనగర్(గుజరాత్),మే 27:** ఉగ్రవాదం పరోక్ష యుద్ధం కాదు అని, ఇది యుద్ధ వ్యూహంగా మారిందని, పాకిస్థాన్ మనపై యుద్ధానికి దిగుతోందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ మే 6వ తేదీ తర్వాత జరిగిన ఆపరేషన్‌లో మృతిచెందిన వారికి పాకిస్థాన్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టిందని, దీన్ని ప్రాక్సీ వార్‌గా గుర్తించలేమని అన్నారు. ఉగ్రవాదుల మృతదేహాలపై పాకిస్థాన్ జాతీయ జెండాలను పరిచిందని, వాళ్లకు పాక్ మిలిటరీ కూడా సెల్యూట్ చేసిందని ఆయన చెప్పారు. దీని ద్వారా ఉగ్రవాద చర్యలను పరోక్ష యుద్ధంగా పరిగణించరాదని, ఇది కావాలని చేస్తున్న యుద్ధ వ్యూహంగా భావించాల్సి వస్తుందని, ఒకవేళ వాళ్లు యుద్ధానికి దిగిగే, అప్పుడు మన సమాధానం కూడా ఆస్థాయిలోనే ఉంటుందని ప్రధానిహెచ్చరించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గుజరాత్ అర్బన్ గ్రోత్ స్టోరీ 20వ సంబరాల్లో ప్రధాని మోదీ పాల్గొని మరోసారి పాకిస్తాన్‌వైఖరిపై ధ్వజమెత్తారు. దేశ విభజన సమయంలోనే ముజాహిదీన్‌లు ఏర్పడ్డారని, వాళ్లను అప్పుడే ఖతం చేస్తే ఈ సమస్య ఉండేది కాదు అని ప్రధాని పేర్కొన్నారు. కశ్మీర్‌లోకి ప్రవేశించిన ముజాహిదీన్‌లను 1947లోనే అంతం చేస్తే,ఇప్పుడు ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదన్నారు. సింధూ నదీ జలాల విషయంలో కుదిరిన ఒప్పందంలో చాలా లోపాలు ఉన్నాయని, సరైన రీతిలో ఆ నదీ జలాల పంపకంపై చర్చలు జరగలేదన్నారు. కశ్మీర్‌లో >>6



కృష్ణమాదిగకు అవార్డు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

### సినీనటులు అనంతనాగ్, శోభనలకు పద్మభూషణ్

**న్యూఢిల్లీ, మే 27:** పద్మపురస్కారాలు రెండో విడత ప్రధానోత్సవం రాష్ట్రపతిభవన్‌లోఘనంగా జరిగింది. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ప్రత్యేకకార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము విభిన్న రంగాల్లో విశిష్టసేవలందించిన పలువురికి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందచేసారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం రోజున ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలనుప్రకటించింది.

వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వరరెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి గతనెల 28వ తేదీ పురస్కారాలు ప్రధానంచేయగా తాజాగా మంగళవారం మరికొందరికి ప్రధానంచేసారు. రెండోవిడత పురస్కారాలు >>6

## గ్రూప్-1 అక్రమాల కేసు

## విచారణకు సహకరించని పిఎస్ఆర్ ఆంజనేయులు!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూపు - 1 అక్రమాల కేసులో ప్రధాన నిందితుడు ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎస్ ఆర్ ఆంజనేయులు రెండో రోజుల విచారణలో అన్నింటికి బదులివ్వకుండా ముక్తసరిగా వ్యవహరించారని పోలీసు వర్గాల సమాచారం..దాటవేత దోరణి ప్రదర్శించారని ఆయన ఏ ఒక్క ప్రశ్నకు నేరుగా సమాచారం తెలపలేదంటున్నారు. ఎక్కడ తప్పు జరగలేదని నిబంధనల మేరకే నడుచుకున్నానని చెప్పేందుకు ప్రయత్నించారు.

పీఎస్ఆర్‌కు సోమవారం దాదాపు 25 ప్రశ్నలు సంధించగా పది ప్రశ్నలకు అసలు సమాధానమే ఇవ్వలేదు. ఏ2 మధుసూదన్‌ను సుమారు 14 ప్రశ్నలు అడిగి కీలకమైన విషయాలు రాబట్టారు. మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేశామని అనడం వెనుక ప్రధానంగా ఎవరున్నారు. ఏ1, ఏ2 మద్యంసంబంధం పరిచయం తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఇద్దరీని వేర్వేరు గదుల్లో ఉంచి ఇంటరాగేషన్ చేశారు. మొదటి రోజు సరిగా సమాధానం చెప్పని ప్రశ్నలను రెండో రోజు అడిగారు. మధ్యాహ్నం 3 గంటలకు రెండు రోజులకస్టడీ ముగియడంతో ఇద్దరినీ వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయాధికారి ఆదేశాలమేరకు విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. నిందితులను కేసు దర్యాప్తి అధికారి, నందగామ ఏసీపీ తిలక్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం ప్రశ్నించింది. మధ్యాలో విజయవాడ నగర పోలీసు కమీషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు కూడా వచ్చి నిందితుల ఇద్దరినీ వేర్వేరుగా దాదాపు 30 నిమిషాల పాటు ఇంటరాగేట్ చేశారు. సీపీ ప్రశ్నలకూ పీఎస్ఆర్ సూటిగా సమాధానాలివ్వలేదని తెలిసింది. హాయలాండ్‌లో ఏర్పాటుచేసిన మాన్యువల్ మూల్యాంకన శిబిరానికి ఎటువంటి అర్హత లేని దాదాపు 40 మందిని క్యామ్‌సైన్ సంస్థ తీసుకొచ్చింది. వారిలో కొందరి వివరాలు గల్లంతు కావడంపై మదును గుచ్చిగుచ్చి ప్రశ్నించారు. వారిని తమ సంస్థలోని రఘు అనే ఉద్యోగి తీసుకొచ్చారని విచారణలో ఆయన వెల్లడించారు. దాంతో పోలీసులు అతడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

వైఎస్ జగన్ పొదిలి పర్యటన వాయిదా! 6లో

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప

: fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 10+4 వెల: 6.50











వార్త

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# ప్రాణాలు తీస్తున్న 'నకిలీ'లు

జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని, పాలకులు ఇంతగా చెబుతున్నా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షలకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగానే ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపుమేరలో కన్పించడం లేదు. నేటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భై శాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ప్రధానంగా మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశ వ్యాప్తంగాసుమారు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యత లేని మందులు విచ్చల విడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్నిగుల్లచేస్తున్న ఈనకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడు తున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ముంబాయిలో ఇలాంటి నకిలీ మందులు వాడడంతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయి వరకు ఆరోగ్య, ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తి చూపుతూ జస్టిస్‌లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టం చేశారు. ఆ నివేదికలు చేసిన ప్రతిపాదనలను పట్టించుకోలేదనేచెప్పొచ్చు. నకిలీమందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా, ఉపయోగించిన మందులు కారణమా అర్థంకాక, వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్య ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందు చూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో ఇటీవల కాలంలో విస్తరిస్తున్న విషజ్వరాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మందికిపైగా ఈ వ్యాధిబారినపడుతున్నారని, అందులో నలభైవేల మందికిపైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది ఎక్కువగా విస్తరిస్తున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కూడా అన్ని రాష్ట్రాల్లోనూ విస్తరిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో డెంగూ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు.ఫలితంగా అదిముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ముఖ్యంగా డెంగ్యూవ్యాధికి ఇప్పటికీ ఔషధం, టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇంకా ఈవ్యాధితోపాటుస్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు. దారిద్య్రరేఖకు దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీస వైద్యం కూడా అందుబాటులో ఉండడం లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణిఅవుతూ మందులుఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలోలేరు. మొన్న నల్గొండ జిల్లాలో జరిగిన వైద్య అధికారుల ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏమాత్రం అనుమతులు, అర్హతలు లేకుండానే ఆస్పత్రులు నడుపుతున్నట్లు బయటపడింది. కొన్నిప్రాంతాల్లో కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులుచేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. వర్షాకాలం వస్తుం దంటేనేవారి పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుంది. అందు బాటులో ఉన్న నాటు వైద్యం, పసర్లు, వేర్లతోనే వైద్యం చేసుకుంటున్నారు. గిరిజనప్రాంతాల్లో డాక్టర్లను,సిబ్బందిని నియమించినా అక్కడికి వారిని పంపడంలో పాలకులు విఫలమవుతున్నారనే ఆరోపణలువస్తున్నాయి. వీటన్నింటిని మించి మందులు, సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదలచేసిన నివేదికప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతానికిపైగా అర్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్న వారిలో 18.8శాతమంది మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యూనాని, సిద్ధ, యోగా, విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్న వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు శాతం మాత్రమే. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితి ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమయాత్తం కావాలి.

ఏకాగ్రత యుద్ధంలో బలానికి రహస్యం. ఇదే మాట మనుషుల అన్ని వ్యవహారిక పోరాటాలకీ వర్తిస్తుంది.



ఎమర్సన్

ప్రపంచంలోని మేధావులందరికన్నా ఒక మంచి అంతరాత్మ గల వ్యక్తి గొప్పవాడు.



బల్వర్‌లిటన్

## ప్రజావాక్కు



### రైలు ప్రయాణం సులభతరం

కొవ్వూరు రాజమండ్రిల మధ్య గోదావరి నదిపై దాదాపు మూడు కిలోమీటర్లు పొడవు కలిగిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిని 1974లో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేసి ఈ నవంబరుకు యాభైఏళ్లు పూర్తి అయింది. దీనివల్లరైళ్ల రాకపోకలుక్రమబద్ధీకరణ జరిగింది. అంతకు ముందు బ్రిటిష్ వారు దాదాపు 150 ఏళ్లక్రితం కొవ్వూరు గోదావరి స్టేషన్ల మధ్య నిర్మించిన హేవలాక్ బ్రిడ్జిని మూసివేసిన తరువాత బాణం ఆకారంలో కట్టిన బ్రిడ్జివల్ల రైలు ప్రయాణం మాత్రమే చేయవలసి వచ్చేది. రైల్‌కమ్ రోడ్డుబ్రిడ్జివల్ల ప్రయాణాలు ఇంకా సులభతరం అయింది. ఇంతకు ముందు రావులపాలెంద్వారా రాజమండ్రి వైపువెళ్లవలసి వచ్చేది. ప్రతీ ఏటా వీటి నిర్వహణ తప్పక చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### తల్లిదండ్రులు ఆలోచించండి

యూ ట్యూబ్‌లు ఇన్‌స్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచి కన్నా చెడు ఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇన్‌స్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్భల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండా ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి. లేదా త్వరలో పోర్న్ మూవీస్ రావడంలో సందేహం లేదు. దిగజారిపోయేది పిల్లలే. తల్లిదండ్రుల్లారా ఆలోచించండి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ధరలను తగ్గించాలి

ఇవాళ ప్రతి వస్తువుల ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అన్నింటిపై పన్నుల భారం పెంచుతూనే ఉన్నారు. ఇలా అన్నింటిపై ధరలు పెంచుకుంటూపోతే సామాన్యుడు ఎలా బతకాలో ఎవరూ ఆలోచించడం లేదు. పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచడానికి ఏ మార్గాలు లేవా? పాలకులు మేధావులు ఆలోచించాలి.

-ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

చాలా ఏళ్ల కిందట ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలివద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టింది. ఇది మెట్టుగూడా నుండి హబ్సిగూడ వెళ్లే బళ్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశం వుంది. దీని వల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేట వెళ్లే బళ్లు ఫ్లైఓవర్ కిందనుంచి నేరుగా వెళ్ళొచ్చు. కానీ ఈ బళ్ళని తిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బళ్లు మెట్టిగూడ వెపు వెళ్లి మెట్రో స్టేషన్ తరువాత గీ టర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్‌ఎంతో అమూల్యమైన పెట్రోల్ వృధా. ట్రాఫిక్ పోలీసులు దీనిని గమనించి ఫ్లైఓవర్ కింద నుంచి బళ్ళను నేరుగా వెళ్లేందుకు అనుమతించాలి.

- నరసింహా, లాలాపేట

### పాత పద్ధతులే మేలు

ప్రైవేట్, కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాల టీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలా పరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆ రోజుల్లో కూడా స్కూల్ అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రి పడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్‌మార్క్ కనీసం నలభైశాతం కావాలి. చూసి రాతవిధానాలను ప్రోత్సహించకూడదు. లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడులాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తోపాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వీరగంట భాస్కర్ రావు, హైదరాబాద్

### పింఛను పంపిణీలో మార్పు రావాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకారణం చేతనయినా ఒక నెల వితంతు పింఛను స్వయంగా తీసుకొనకపోతే మరుసటి నెలలో బాకీ పడిన దానికి తీసుకునే అర్హతను కోల్పోతారు. రెండు నెలలు ఏకారణం చేతనయినా తీసుకోనట్లయితే మూడవ నెలలో మొత్తం ఇస్తామని సిఎం చెప్పినట్టు గుర్తు. ఏ కారణం చేతనైనా ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చి ఆ నెల పింఛను తీసుకోలేని పరిస్థితులలో ఉంటే మరుసటి నెల పింఛను మాత్రమే ఇస్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్పందించాలి.

- ఎన్.నాగరాజు, విజయవాడ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఫీజుల పెంపుపై నియంత్రణేది?

*విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు.ఫీజుల నియంత్రణ,టీచర్ల నియామకం,డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యాహక్కు చట్టంలో ఉంది.కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.*

**డాక్టర్ మోటె చిరంజీవి**

ప్రైవేటు బడి ఫీజు భారమైంది. అక్షరాలు దిద్దించడానికే లక్షలు దాటింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు సర్వాత్రా ఇదే పరిస్థితి.ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే సైతం నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమన్యాలు ఇష్టారీతిగా యేటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు. దీంతో పిల్లలను చదివించడానికి తల్లింద్రులకు తడిసి మోపెడవుతుంది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 44శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలలో గత మూడేళ్లలో ఫీజులు 50 నుంచి 80 శాతం పెరిగాయని చెప్పినట్లు సర్వే నివేదిక వెల్లడించింది.దేశ వ్యాప్తంగా ఉన్న 309జిల్లాల్లోని 31 వేల మంది స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న దాదాపు 93శాతం మంది తల్లిదండ్రులు పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను అవకాశంగా మలుచుకున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వివిధ పేర్లతో బురిడీ కొట్టిస్తున్నాయి. దీంతో అత్యాశకు పోయి లక్షలు కుమ్మరిస్తూ భారం భరిస్తున్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5 శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈఆర్థికభారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. ఒకప్పుడు గ్రామర్, కాన్సెప్ట్ స్కూళ్లు అంటేనే అదేదో బ్రహ్మ పదార్థంలా చూసేవారు. ఇప్పుడు కాన్సెప్ట్ పోయి టాలెంట్, టెక్నో, ఈటెక్నో, డీజీ, మోడల్ స్కూల్, ఐఐటీ, జేఈఈ, సివిల్స్ ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను ఊహాలోకంలోకి తీసుకెళ్లేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి.ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30 శాతం ఫీజులను యాజమాన్యాలు యథేచ్ఛగా పెంచుతూ వెళ్తున్నాయి.జీవో నెంబర్ 91 ప్రకారం దరఖాస్తు రుసుం రూ.100, అడ్మిషన్ ఫీజు రూ.500 మాత్రమే తీసుకోవాలి.పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టరాదు. సెక్షన్ 8(1) ప్రకారం విద్యాసంస్థ పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలింపియాడ్, కాన్సెప్ట్, ఈటెక్నో వంటి పదాలను చేర్చకూడదు. జీవో 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండాలి.అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచాలి. కానీ ఏ ఒక్క కార్పొరేట్ విద్యాసంస్థల్లో అగ్నిమాపక సామగ్రిని పెట్టడం లేదు.కనీసం నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా చెప్పకుండా పరిమితి లేకుండా ఫీజులను వాళ్లే నిర్ణయించేస్తున్నారు. చాలా పాఠశాలల్లో ఎత్తయిన గోడలు, ఏసీ తరగతి గదులు, ప్రత్యేకమైన టేబుళ్లు, కుర్చీలు,ఏసీ బస్సులు, డిజిటల్ బోర్డులు, డిజిటల్ మెటీరియల్ చూపి,భారీగా ఫీజులు



వసూలు చేస్తున్నారు.సాధారణంగా, టైర్ 1, టైర్ 2 నగరాల్లో,ప్రైవేట్ స్కూళ్ల ట్యూషన్ ఫీజులు ప్రతి నెలా రూ. 2,500 నుండి రూ. 8,000వరకు ఉంటాయి. కొన్ని స్కూళ్లు వార్షిక ఫీజులు కూడా విధిస్తాయి,ఇవి ఒక్కో స్కూల్‌కి ఒక్కో విధంగా ఉంటాయి.ఉదాహరణకు, ముస్సోరీలోని వుడ్‌స్టాక్ స్కూల్ భారతదేశంలో అత్యంత ఖరీదైన పాఠశాలలలో ఒకటి.వార్షిక ఫీజులు రూ.18 లక్షలకు చేరుకుంటున్నాయి. ప్రైవేట్ స్కూల్‌ఫీజులు తల్లిదండ్రులకు ఒక ప్రధాన అంశం. ఫీజులు చాలా ఎక్కువగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్చడానికి వెనకడుగు వేస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు,నగరాలు ఫీజులను నియంత్రించడానికి చట్టాలు,నిబంధనలు తీసుకువచ్చాయి. కానీ రాష్ట్రంలో విద్యా కమిషన్ వున్న స్కూల్ ఫీజులలో ఎటువంటి మార్పు లేదు.విద్యార్థుల నుండి తీసుకున్నటువంటి ఫీజులో పాఠశాల నిర్వహణ, విద్యుత్, అద్దె ఖర్చులు,15 శాతం స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలి.15 శాతం ఫీజును స్కూల్ సిబ్బందికి బీమా, భవిష్యనిధి కోసం కేటాయించాల్సి ఉంటుంది.2008 జీవో నెం.90, 91, 92 ప్రకారం ఫీజు నిర్ణయించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, విద్యార్థి సంఘాలు,ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేయాలి. దీనికి కలెక్టర్ చైర్మన్‌గా ఉండాలి. ఈ కమిటీ పాఠశాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, పరిస్థితి చూసి ఎంత ఫీజులు వసూలు చేయాలనే విషయమై నివేదిక ఇస్తుంది. దీనిపై విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు.ఫీజుల నియంత్రణ,టీచర్ల నియామకం,డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యా హక్కు చట్టంలో ఉంది.కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు.ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.చట్టాన్ని ఉల్లంఘించే స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా విద్యావ్యవస్థను నడిపే దిశగాచర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 12 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను,నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12 ప్రకారం టీచర్ విద్యార్థుల నిష్పత్తి 1:20 కి మించరాదు. చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. ఇవే కాకుండా పాఠశాలల్లో మున్సిపాలిటీ పరిధిలో అయితే 1000 చదరపు మీటర్ల ఆట స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు దేన్నీ పాటించడంలేదు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు సభ్యులుగా ఉన్నటువంటి ఫీ రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు,తల్లిదండ్రులు, విద్యావేత్తలు చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టినటువంటి బాధ్యత ఉంది. ఈ విధంగా చేసినట్లయితేనే అధిక ఫీజులను వసూలు చేయకుండా ఉంటుంది. ఫీజులను కొంతమేరకు నియంత్రించవచ్చు. ●

# రైతు కాడివదిలితే దేశ భవిత ప్రశ్నార్థకం!

**పులి రాజు**

డెబ్భైఏడేళ్ల స్వతంత్ర భారతదేశంలో పండించిన పంటలకు ధరల పైన స్వతంత్రం రాని ఒకే ఒక వ్యక్తి రైతు. ఆదాయ భద్రత లేని ఏకైక రంగం వ్యవసాయ రంగం. వ్యవసాయదారుడు అంటేనే సమాజంలో ఒక చిన్న చూపు. ఆదాయం మాట పక్కన పెడితే కనీసం పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను చూసి నేటి యువ తరం వ్యవసాయం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. వ్యవసాయంలో ఉన్న యువతరం వ్యవసాయాన్ని వదిలి వేరే మార్గాన్ని వెతుక్కుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన నాగలి, ఎడ్లు, కొడవలి లాంటివి ఇప్పటి తరానికి తెలవకుండా పోయిన సంగతి తెలిసిందే! భవిష్యత్తులో పై వాటిని, రైతులను మ్యూజియంలో చూసే పరిస్థితి వచ్చేటట్లు ఉంది. భారత వ్యవసాయం సంక్షోభంలో లేదు, కానీ రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడు. మన దేశంలో ప్రతి అర్ధగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రతిరోజు సుమారు 2 నుండి 3 వేల మంది రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. ఇంకా 40 శాతం మంది రైతులు వ్యవసాయం అంటే ఇష్టం లేకున్నా, నష్టాలను మూటగట్టుకుంటున్నా కూడా వ్యవసాయం ఎందుకు చేస్తున్నారంటే భార్య, పిల్లలను, తల్లిదండ్రులను, ఊరును, బంధువులను వదిలిపెట్టలేక వ్యవసాయం చేస్తున్నారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం భారతదేశంలో 1995 నుండి 2022 వరకు 3,97,540 మంది రైతులు, తెలంగాణలో 33,325 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారిక లెక్కలు వివరిస్తున్నాయి. దేశ జనాభాకు సరి పోయే ఆహారాన్ని ఉత్పత్తిచేస్తున్న వ్యవసాయ రంగంబాగానే ఉంది. కానీ ఆ ఉత్పత్తికి మూల కారణమైన వ్యవసాయ దారుడు మాత్రం అప్పుల ఊబిలోకి నెట్టబడి దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న దృశ్యాన్ని మనం



నిత్యం చూస్తూనే ఉన్నాం. భూమి అనేది ఆకలి తీర్చే కన్న తల్లి లాంటిది. ఆ భూమి భవిష్యత్ తరాలకు వారసత్వ సంపద! రైతు అంటే ప్రభుత్వాలు నిర్వచనం ప్రకారం పట్టా పాస్ బుక్ ఉంటే రైతు. ఒకప్పుడు భూమి అంటేపంటలు పండించే ఒక ప్రధాన సాధనం, ఒక బతుకు దెరువు, ఆ కుటుంబానికి వారసత్వ సంపద,ఒక భరోసా! ఆ గ్రామస్తుల ఆస్తి కానీ ఇప్పుడు భూమి అంటే పంటలు పండించే సాధనం కాదు. భూమి అంటే సామాజిక హోదాకు ప్రతిరూపం. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న రైతు బీమా, రైతు బంధు/ రైతు భరోసా, పన్నుల మినహాయింపు లాంటి పథకాలను ఉపయోగించుకోవడాకి ఐదుగుంటల నుండి వందల ఎకరాలలో కొనుగోలు చేస్తున్నారు. మాకు భూమి ఉంది అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నారు. సాధారణ ఉద్యోగి నుంచి మంత్రుల స్థాయి వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వందల ఎకరాలు కొని ఫామ్ హౌస్ కట్టుకొని సెలవు రోజులలో ఎంజాయ్‌చేయడానికి ఉపయోగపడుతున్న పంట పొలాలు. ఇవాళ రైతుల చేతిలో భూమిలేదు. భూమి పట్టా ఉన్నవారు రైతులుకారు. తెలంగాణలో భూమి పట్టా దారుల సంఖ్య2018 -19 లో 50,23,861, 2024-25 లో 70,60,000. పట్టా దారులు పెరుగుతున్నారు కానీ రైతులకు తగ్గుతున్నారు. భూమి ఉండాలి కానీ ఆ కుటుంబం వ్యవసాయం చేయదు.వ్యవసాయం చేసే యువకులకు పిల్లను ఇవ్వడానికి ముందుకు రావడం లేదంటే అతిశయోక్తి కాదు. సిద్ధిపేట జిల్లా,వర్గల్ మండలం, తునికి ఖల్సా గ్రామంలో గ్రామస్తులకు 1133ఎకరాలుంటే ఇతరులకు 1203ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. నేటి యువతరం సెక్యూరిటీ గార్డ్ గానైనా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు కానీ వ్యవసాయం చేయడానికి ఇష్టపడడం లేదు.యువతరాన్ని వ్యవసాయం వైపు మళ్లించాలంటే కొన్నిసూచనలు. మనం వ్యవసాయదారులను గౌరవించాలి. వ్యవసాయం బతుకులపైన భరోసా కల్పించాలి.పెట్టిన పెట్టుబడులను తిరిగి రాబట్టుకునేటట్టు ఉండాలి.పండిన పంటలకు లాభసాటిధరలుండాలి. రుణసౌకర్యం కల్పించాలి. రైతు బీమాతో పాటు పంటల బీమాలు కచ్చితంగా అమలుచేయాలి. రైతుల పిల్లలకు రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి.అభివృద్ధి పేరు మీద రైతుల దగ్గర నుండి బలవంతంగా పంటపొలాలను తీసుకోడదు. ●

# అంతర్జాతీయ గుర్తింపునకు బలూచిస్థాన్ నిరీక్షణ

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**

బలూచిస్థాన్, కఠినమైన పర్వతాలు, విశాలమైన ఎడారులతో కూడిన ఈ భూమి, ఎప్పటికప్పుడు అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడిన ప్రాంతం. స్వంత సంస్కృతి, చరిత్రతో గుర్తింపు పొందిన బలూచి ప్రజలు, పాకిస్థాన్ చేతిలో దశాబ్దాలుగా వ్యవస్థాపిత అణచివేతను, క్రూరత్వాలను ఎదుర్కొంటున్నారు. స్వతంత్ర బలూచిస్థాన్ డిమాండ్ ఒక ఆకస్మిక తిరుగుబాటు కాదు. బ్రిటిష్ వలస పాలన తర్వాత పాకిస్థాన్ రాష్ట్రం చేతిలోని శతాబ్దాల పోరాటం ఫలితం. ఈ ఉద్యమాన్ని అర్థం చేసుకోవడానికి, బలూచిస్థాన్ భౌగోళిక స్థితి, చారిత్రక నేపథ్యం, సామాజిక ఆర్థిక పరిస్థితులు స్వాతంత్ర్య డిమాండ్‌కు కారణమైన దమనవిధానాలను తెలుసుకోవాలి. భౌగోళికంగా, బలూచిస్తాన్ పాకిస్థాన్‌లో అంతర్భాగం. భూభాగం పరంగా అతిపెద్ద విశాలమైన ప్రాంతం. కానీ, జనసాంద్రత చాలా తక్కువ. ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దులు అలాగే అరేబియన్ సముద్ర తీరం ఉండటం వల్ల ఇది భూరాజకీయంగా (జియో పాలిటిక్స్‌కి స్ట్రాటజిక్)ముఖ్యమైన ప్రాంతం. ఇక్కడి ఎడారుల క్రింద సహజవాయు వనరులు, బంగారం, రాగి వంటి ఖనిజాలు ఎన్నో ఉన్నాయి. ఈ వనరులు సంపదను తెచ్చి పెట్టాల్సినవి, కానీ అది శాపంగా మారింది. పాకిస్థాన్ ప్రభుత్వం, విదేశీ పెట్టుబడిదారులతో కలిసి, ఈ వనరులను దోచుకుంటోంది. కానీ బలూచి ప్రజలు బీభత్సమైన పేదరికంలో మగ్గుతున్నారు. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సేవలు విస్మరించబడ్డాయి. నిరుద్యోగం అధికం. బలూచిస్తాన్ నుండి సంపద ఇస్లామాబాద్‌కు ఇతర విదేశీ కంపెనీలకు వెళ్తుంది కానీ, స్థానికులకు ఏమీ లభించదు. చారిత్రకంగా, బలూచిస్థాన్ 1948లో పాకిస్థాన్‌తో బలవంతంగా కలిపేముందు స్వతంత్ర రాజ్యంగా ఉండేది. కలాత్ ఖాన్ (స్వతంత్ర పాలకుడు) సైనిక బెదిరింపులతో పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించాల్సి వచ్చింది. ఈ నిర్ణయాన్ని బలూచి ప్రజలు ఎప్పటికీ అంగీకరించలేదు. అప్పటి నుండి, ప్రతి తిరుగుబాటును క్రూరమైన సైన్యదాడులతో అణిచివేసారు. 1970లలో, ఎన్నికైన బలూచిస్థాన్ ప్రభుత్వాన్ని



రద్దు చేసిన తర్వాత పూర్తి స్థాయి తిరుగుబాటు జరిగింది. దానితో సైన్యం హింసాత్మకంగా ప్రతిస్పందించి, వేలాది మందిని చంపింది. ఈ రోజుకూడా ఇదే విధానం కొనసాగుతోంది. బలవంతపు అదృశ్యాలు, న్యాయవిధానం లేని హత్యలు, సామూహిక స్థానభ్రంశం అనేవి రోజువారీ సంఘటనలు. పాకిస్థాన్ సైన్యం ఏ విధమైన శిక్ష లేకుండా కార్యకలాపాలు చేస్తోంది. హక్కులు లేదా స్వయం ప్రభుత్వం గురించి మాట్లాడే కార్యకర్తలు, పత్రికా సంపాదకులు, విద్యార్థులను కూడా అత్యాచారాలు చేస్తోంది. 'కిల్ అండ్ డంప్' విధానం క్రింద యువకులను గుట్టుగా కిడ్నాప్ చేసి, చంపి గోతిలో పాతిపెడతారు. ఆ శవాలు ఎప్పటి కో దొరుకుతాయి. ప్రజల్లో అలాంటి భయాన్ని పాకిస్థాన్ ఆర్మీ పెంచి పోషించింది. కానీ బలూచి ప్రజల ధైర్యాన్ని అణచివేయలేకపోయింది. సామాజికంగా ఆర్థికంగా, బలూచిస్థాన్ ఉద్దేశపూర్వకంగా వెనుకబడిన ప్రాంతంగా ఉంచేశారు. అక్షరాస్యత రేటు పాకిస్థాన్తో పోలిస్తే అత్యంత తక్కువ. ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో లేవు. పాకిస్థాన్ విధానాలు బలూచి గుర్తింపును అణచివేయడానికి నాన్ బలూచి వలసదారులను ఇక్కడికి తెచ్చి జనాభా నిర్మాణాన్ని మార్చడానికి ప్రయత్నిస్తోంది.ప్రజల సాంస్కృతిక జీవనాన్ని కూడా అణచివేస్తుంది. బలూచి భాషను అణచివేస్తున్నారు, బలవంతంగా ఉర్దూ భాషను వారిపై రుద్దుతున్నారు. వారి సంప్రదాయాలను 'వెనుకబడినవి' అని తిరస్కరిస్తున్నారు. మీడియాపై నియంత్రణ విధించారు. అంతర్జాతీయ ప్రేక్షకులను ఈ అత్యాచారాలను డాక్యుమెంట్ చేయడానికి అనుమతించరు. పాకిస్థాన్ ప్రచారం బలూచి జాతీయవాదులను "తీవ్రవాదులు' గా చిత్రీకరిస్తుంది, కానీ నిజానికి వారి పోరాటం రాష్ట్రస్పాన్సర్ చేయబడిన అణచివేతకు వ్యతిరేకంగా జీవిత పోరాటం చేస్తున్నారు. ఆర్థికంగా, బలూచిస్థాన్ దోపిడీకి గురైన ప్రాంతం. చైనా, పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) వంటి బహుళ బిలియన్ డాలర్ ప్రాజెక్టులు బలూచి భూముల్లోకి ప్రవేశిస్తున్నాయి. కానీ ప్రజలకు ఏమీ లాభంలేదు. బదులుగా, వారి భూములు జప్తు చేయబడుతున్నాయి. పర్యావరణ నాశనం జరుగుతోంది. చైనా పాకిస్థాన్ మిలిటెంట్లు మాత్రం వారిని క్రూరంగా హింసించేవారు. అనేక తిరుగుబాట్లు జరిగాయి. అందుకే ఇప్పుడు పాకిస్థాన్ మిలిటరీ పై తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్య ప్రకటన చేశారు.వారి సరిహద్దులతో కూడిన మ్యాప్ రూపొందించి, జాతీయ జెండాను ఎగురవేశారు నెట్‌లో అదృశ్యాలను పోస్ట్ చేశారు. భారతదేశాన్ని, ఐక్యరాజ్యసమితిని తమ రిపబ్లిక్ బలూచిస్తాన్‌ను గుర్తించమని కోరుతున్నారు. ●


పసుపు సైన్యానికి స్వాగతం-సుస్వాగతం
మహానాడు
పబ్బాపురం, కడప మే 27,28,29 తేదీలలో
విచ్చేస్తున్న తెలుగుదేశంపార్టీ
నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు
స్వాగతం...
సుస్వాగతం...
రండి...
తరలిరండి...
నారాయణరావు అట్లూరి
కన్వీనర్, ఎన్టిఆర్ లిటరేచర్ కమిటీ
గౌ॥ అధ్యక్షులు, ఎ.పి.సాధు పరిషత్

# ఎపిలో చోటులేదు



మంగళవారం కడప మహానాడులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు

>> రాష్ట్రంలో నేరస్తులకు చోటు ఉండదని, అవినీతిపై పోరాడిన పార్టీ తమదేనన్నారు. తమ పోరాట ఫలితంగానే ఓబులాపురం మైనింగ్‌లో అవినీతికి పాల్పడిన వారికి జైలుశిక్ష పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరుగుతోందని, శిక్ష ఆలస్యం కావచ్చు కాని అక్రమార్కులు తప్పించుకోలేరని సిఎం స్పష్టం చేశారు. తమ పార్టీ బిసిలకు ఎప్పటినుంచో వెన్నుదన్నుగా ఉందని వారు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి తాము తీసుకొచ్చామన్నారు. అందువల్లనే అనేక పార్టీలు బిసిలను గుర్తించడం ప్రారంభించాయని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే అనేక కీలక నిర్ణయాలలో తెలుగుదేశం పాత్ర ఉందని, ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఆలోచించే విధానాలు దేశం రేపు ఆలోచిస్తుందనేది అనేక మార్లు రుజువైందని చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగించామని, అందువల్లనే పెట్టుబడులు భారీగా వస్తాయని సిఎం చెప్పారు.

కార్యకర్తల పోరాటం వల్లే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కేశారని, అంతేకాక అక్రమ కేసులు పెట్టి హింసించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుజాతి అభివృద్ధి కోసమే టిడిపి పనిచేస్తుందని, కార్యకర్తల కష్టానికి గౌరవం గుర్తింపు ఇచ్చి సంక్షేమాన్ని అందిస్తామని బాబు భరోసా ఇచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ చేంజర్‌గా సిఎం అభివర్ణించారు. వచ్చే ఆగస్టు 15నుండి మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం ఉండాలని దీనికి మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని సాధించే వరకు రాష్ట్రాన్ని తెలుగు జాతిని నెంబర్ 1గా చేస్తామని అన్నారు. సంక్షోభం తెలుగుదేశానికి కొత్తకాదని ఆయన అభిప్రాయ పడ్డారు. గత ఎన్నికల్లో కడపలో 10కి 7 సీట్లు గెలిచామని వచ్చే ఎన్నికల్లో కడపలో క్లీన్ స్వీప్ చేయాలని నేతలను దిశానిర్దేశం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కార్యకర్తలు అధికారులు న్యాయం చేయక పోతే వారికి శాఖాపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్దనోట్ల అవసరంలేదని వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సిఎం చంద్రబాబుపేర్కొన్నారు. మంత్రులు లోకేష్, హోంమంత్రి అనిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పార్థసారథి, సవిత, బిసి జనార్ధన్‌రెడ్డి, కేంద్ర మంత్రులు చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి తదితరులతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన



తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన పౌరవిమానయాన శాఖ**

మహానాడు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహానాడులో తొలిసారి డిజిటల్ ఫార్మెట్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నందమూరి కుటుంబాలకు సంబంధించిన విషయాలను తెలియజేసే విధంగా ఫొటోలను ప్రదర్శించారు. అదేవిధంగా యువగళం పాదయాత్ర విషయాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర విశేషాలు పుస్తకాలతోపాటు ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమైన ఘటనలను పుస్తకాలను కూడా ప్రదర్శనలో పెట్టారు. ఎగ్జిబిషన్‌ను తిలకించిన అనంతరం రక్తదాన, వైద్య శిబిరాలను ప్రారంభించి అనంతరం రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి అభినందించారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం : మంత్రి అచ్చెన్నాయుడు**

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని, ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికలో మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం తెలుగుదేశం కృషి చేస్తోందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకే తెలుగు దండు కదం తొక్కిందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ తమ పార్టీ భవిష్యత్తు అని ఆకాంక్షించారు.

**అలుపెరగని శ్రామికుడు సిఎం చంద్రబాబు : పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

ముఖ్యమంత్రి అలుపెరగని శ్రామికుడని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. మహానాడులో మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిలబడి ధైర్యంగా పోరాడారని కీతాబునిచ్చారు. కార్యకర్తలు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యుగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

**కడప గడపలో పసుపు తోరణం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

గత 43 ఏళ్లుగా కార్యకర్తలు పసుపు చొక్కాలు ధరించి పార్టీకి అండగా ఉన్నారని, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అభిప్రాయపడ్డారు. కడప మహానాడులో ఆయన మాట్లాడుతూ 2022 ఒంగోలులో జరిగిన మహానాడు కార్యకర్తలకు ధైర్యం ఇచ్చిందని గుర్తు చేశారు. 2023 రాజమండ్రిలో జరిగిన మహానాడు యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తల నినాదాలతో మారుమోగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు కష్టపడి ప్రజలతో మమేకమై దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. కడప నగరం అంతా పసుపు తోరణంగా మారిందని తెలిపారు.

# తీరు మారాలి

>> జనం ఎలా ఉంటుందన్నారు.

**ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..?**

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటాయన్నారు.

**సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై**

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం తదితర అంశాలు ఈ కార్యక్రమంలో చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలోకూడా విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్లు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులనుకావచ్చు...బెదిరింపు ధోరణిలోదారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఎపి ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

>> మాట అనలేదు. నా తల్లి ఎంత ఆవేదన చెందారో కళ్లారా చూశానని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారు. సమాజంలో ఆడవాళ్లను చులకనగా మాట్లాడారు. అవమానించిన వారి పరిస్థితి ఏమైంది. అర్థమైందా రాజా అంటూ లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అధికారం కొత్తకాదు, ప్రతిపక్షం కొత్తకాదు. తెలుగుదేశం పార్టీ తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ అన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రానికి మంచి చేస్తాం. 2029లో ప్రజలే తీర్పిస్తారన్నారు. ఇందులో భాగంగా ఆయన పార్టీ తరఫున ఆరు శాసనాలను విడుదల చేశారు. వీటిపై చర్చించి మహానాడు చివరి రోజు ఆమోదంచ బోతుందన్నారు. వీటిలో కొన్ని కీలక అంశాలున్నాయన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరు శాసనాలను ప్రతిపాదించారు. ఇందులో మొదటిది తెలుగుజాతి విశ్వఖ్యాతి, రెండవది యువగళం, మూడోది స్త్రీశక్తి, నాలుగవది పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, ఐదవది అన్నదాతకు అండగా, ఆరవది కార్యకర్తలే అధినేత, ఈ ఆరు శాసనాలపై ఇవాళ, రేపు చర్చిస్తారని అనంతరం వీటిని ఆమోదిస్తూ చివర్లో తీర్మానిస్తారని తెలిపారు. జాతి కోసం పుట్టిన ఏకైకపార్టీ తెలుగుదేశం మంత్రి లోకేష్ అన్నారు. తమకు అధికారం కొత్తకాదని, ప్రతిపక్షం కొత్తకాదని కార్యకర్తలకు తెలిపారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా మారాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మెగా డిఎస్సీ ద్వారా 16347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారని విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలిపారు. రాజకీయ నేతలు భాష మార్చుకోవాలని లోకేష్ నేతలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి పాడుపడుతుందన్నారు. 2029లో జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎవరిని గెలిపించాలో, ఎవరిని ఓడించాలో వారే నిర్ణయిస్తారన్నారు. రెడ్‌బుక్ పేరు చెబితే చాలా మంది హడల్ పోతున్నారు. కొందరు అడవుల్లోకి వెళితే కొందరు బాత్‌రూంలో, మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారన్నారు. విఆర్ఎస్‌ఎ కంపెనీకి ఎకరం 99 పైసలకు ఇచ్చామని నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. జగన్ తీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం పరిశ్రమలను తరిమేస్తే టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చేదానికి తీవ్ర కృషి చేస్తుందన్నారు.

కడపలో స్టీల్ ఫ్యాక్టరీకి జిందాల్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. మరికొద్ది రోజుల్లో స్టీల్ పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయన్నారు. టిడిపి జాతీయ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేసన్ విడుదల చేశామన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందని, అనంతరం రేపు నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్తం బలం గొప్పదని లోకేష్ అన్నారు. పసుపుజెండా దించకుండా పోరాడే కార్యకర్తలే నాకు స్ఫూర్తి అన్నారు. ముఖ్యమంత్రి పదవికి అంత తొందర లేదని, చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ అని ఆయన ఇంకా యువనాయకులే అన్నారు. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరని, సేవ చేసేందుకు పదవులకు సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాము కాబట్టి అంతా బాగుందనడం సరికాదు, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళితేనే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి లోకేష్ అన్నారు.



## రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీ రామారావు అవార్డు లభించింది. మొగల్ రాజపురంలోని ..సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఈనెల 31 సాయంత్రం అవార్డు బహుకరించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి, బోడి ఆంజనేయ రాజు ఒక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తిచేసిన, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి ఉత్సవంలో భాగంగా ఈఅవార్డు బహుకరణ జరుగుతుంది. తెలుగుచలన చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా దక్షిణ భారతంలో రాజేంద్రప్రసాద్ ప్రసిద్ధుడు. 1977లో బాపు-రమణ స్నేహం చిత్రంతో చలన చిత్రంతో గుర్తింపు పొందారు. ఎన్టీఆర్‌కు అత్యంత ఆత్మీయంగా ఉన్న రాజేంద్రప్రసాద్ ఈ ఏడాది ఎన్టీఆర్ఎక్స్ రే స్మారకపురస్కారం లభించింది.

# కాలు దువ్వితే బుద్ధిచెబుతాం

>> ఉన్న డ్యామ్‌ల నుంచి ఇసుకను తీసివేసేందుకు కూడా అనుమతులు లేని విధంగా ఒప్పందం కుదర్చుకున్నట్లు ఆరోపించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసి, మన డ్యాముల్లో నీటి సామర్థ్యాన్ని పెంచుతుంటే, పాకిస్థానీలు ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను 1947లోనే సర్దార్ వల్లభాయ్ పటేల్ తమ ఆర్మీతో వెనక్కి తీసుకోవాలని భావించారన్నారు. 2014లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత దేశం 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మన దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా మారిందన్నారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందని, ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న వత్తిడి ఇప్పుడు దేశంపై ఉందన్నారు. పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోదీ తెలిపారు. మన శరీరం ధారుఢ్యంగా ఉన్నా ఒక చిన్న ముల్లు గుచ్చుకున్నా దాని వల్ల నొప్పి ఉంటుందని, మనకు నొప్పిని కలిగిస్తున్న ఉగ్రవాదం అనే ఆ ముల్లును శాశ్వతంగా పీకేస్తామని ప్రధాని మరోసారి స్పష్టంచేసారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

>> అందుకున్నవారిలో సినీనటిశోభన పద్మభూషణ్ పురస్కారం అందుకోగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిక పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కెఎల్ కృష్ణలు పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంతనాగ్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్, కిశన్‌రెడ్డి, ధర్మేంద్రప్రధాన్, ప్రహ్లాద్‌జోషి పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జిల బదలీ

>> హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వి. కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదలీ చేయాలని ప్రతిపాదించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జీ కర్నాటక హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

**వారం - వర్జ్యం**

తేది : 28-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ రా. 1.57
మృగశిర రా. 12.32
వర్జ్యం ఉ. 8.18-9.46
దు.ఉ. 11.39-12.31
శుభసమయం : ఉ.5.10-6.00
రాహుకాలం - మ. 12.00-1.30

**వార్తాఫలం**

**మేషం :** పాతమిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. దూర ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు.

**వృషభం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావన వుంటుంది. వస్తుసేకరణ.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**సింహం:** భూవివాదాలలో తొందర పాటు వద్దు. ధనవ్యయం. ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** మిత్రులే శత్రువులుగా మారి సమస్యలు సృష్టిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వ్యయ ప్రయాసలు.

**తుల :** శ్రమ పెరుగుతుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం పెరుగుతుంది.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వస్తు సేకరణ.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దైవ దర్శనాలు. సోదరుల కలయిక.

**మీనం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కృష్ణాబోర్డుకు ఎపి జలవనరుల శాఖ లేఖ

## మరో 4 టిఎంసి నీటిని కేటాయించాలని విజ్ఞప్తి

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి మరో 4 టీఎంసీల నీటిని కేటాయించాలని కృష్ణా బోర్డు ఛైర్మన్‌కు ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి మళ్లీ లేఖ రాశారు. సాగర్ కుడి కాలువకు 10 టీఎంసీలు కావాలని కోరగా 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్ల సరిపోవని మరో 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్ల సరిపోవని మరో 4 టీఎంసీలు కావాలని ఇప్పటికే లేఖరాశారు. శ్రీశైలం జలాశయంలో ప్రవాహాలు పెరుగుతున్నందున తాజా లెక్కల ప్రకారం బోర్డు కేటాయింపులు పోనూ రెండు ఉమ్మడి జలాశయాల్లో 9.846 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయని వాటి నుంచి ఏపీ అవసరాలు తీర్చాలని లేఖలో ఆయన కోరారు. సాగర్ కుడి కాలువలో చివరి వరకు నీళ్లు వెళ్లాలంటే ఎలాంటిఆటంకం లేకుండా పంపవలసి ఉంటుందని, అందువల్ల మరో4 టీఎంసీలు అవసరమ వుతాయని వివరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయకట్టు రైతాంగం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ హక్కుకు అనుగుణంగా నీటినివ్వాలని కోరారు.

# వైఎస్ జగన్ నేటి పొదిలి పర్యటన వాయిదా!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీసీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లా పర్యటన వాయిదా పడింది. బుధవారం పొదిలిలో జగన్ పర్యటించాల్సి ఉండగా వాయిదా పడిందని వైకాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో పొదిలి పర్యటన వాయిదా పడినట్లు పేర్కొంది. వాతావరణం అనుకూలించిన తర్వాత వైఎస్ జగన్ ప్రకాశం జిల్లా పర్యటన తేదీలను వైసీపీ ఖరారు చేయనుంది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం పోరుబాట కార్యక్రమాన్ని వైసీపీ తలపెట్టింది.

కూటమి పాలనలో మద్దతు ధర లేక రైతాంగం కష్టాలు పడుతోంది. ఈ నేపథ్యంలో పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వెళ్లిస్వయంగా సమస్యలు తెలుసుకోవాలని వైఎస్ జగన్ భావిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న పొగాకు రైతులను పరామర్శించేందుకు సిద్ధమయ్యారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వంపై జగన్ఒత్తిడి నేనున్నారు. జగన్ పర్యటనకు భారీగా రైతులు, వైసీపీ శ్రేణులు తరలి వచ్చే అవకాశం ఉంది. పొదిలి పర్యటన కోసం ఇవాళ బెంగుళూరు నుంచి తాడేపల్లికి వచ్చేందుకు సిద్ధమయ్యారు. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పర్యటన వాయిదా పడింది.

# పరీక్షలను ఎదుర్కొన్న ప్రతిసారి టిడిపి విజేతగానే నిలిచింది

## -సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం మహాపండుగ మహానాడు సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు పార్టీ అధినేత"ఎక్స్" వేదికగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతమన్నారు.. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగు దేశం పవిత్ర కర్తవ్యం. ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది మన సంకల్పం. అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నాం. తెలుగుదేశం పరీక్షల్ని ఎదర్కొన్న ప్రతిసారి విజేతగానే నిలిచింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశ్వరూపం సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న తొలి మహానాడును కడపలో నిర్వహిస్తున్నాం. మహానాడు సందర్భంగా ప్రజా సేవకు పునరంకితమవుతూ యువగళంకు ప్రాధాన్యతనివ్వాలని అన్నదాతకు అండగా నిలవాలని కోరుతున్నా. స్త్రీ శక్తికి పెద్దపీట వేయాలని పేదలో సేవలో నిరంతరం శ్రమించాలని తెలుగు జాతి విశ్వఖ్యాతి లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. కార్యకర్తే అధినేతగా మారాలనే నూతన మార్గదర్శకాలతో ఇనుమడించిన ఉత్సాహంతో మనం ముందుకు సాగాలి. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది . కార్యకర్తలే పార్టీకి బలం, బలగం, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలు నాకు నిత్య స్ఫూర్తి. నేటినుంచి ప్రారంభం అవుతున్న పసుపు పండగ మహానాడుకు అందరికీ ఘన స్వాగతం పలుకుతున్నానంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## జూన్ 2న కవిత కొత్తపార్టీ?: ఎంపి రఘునందనరావు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆయన కుమార్తె కవితల మధ్య మధ్యవర్తులెందుకు? అని ఎంపి రఘునందన్‌రావు ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ పెట్టబోతుందని జోస్యంచెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తుందన్నారు.

# లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

>> ఇవ్వకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని స్పష్టంచేసింది. సాక్ష్యం ఇచ్చేందుకు ప్రత్యేక కోర్టు మరోసారి అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడింది. దళితుల హత్య కేసుతోపాటు మరో కేసునూ కలిపి విచారించాలన్న హైకోర్టు ఆదేశాలకు ప్రత్యేక కోర్టు న్యాయాధికారి కట్టుబడి వ్యవహరించలేదని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో లక్ష్మీపేటలోని ప్రత్యేక కోర్టులో విచారణను జూన్ 16 వరకు నిలుపుదల చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. భూమి సాగు విషయమై 2012 జూన్ 12న తలెత్తిన ఘర్షణలో ఓ సామాజిక వర్గానికి చెందిన వారు చేసిన దాడిలో శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేటకు చెందిన ఐదుగురు దళితులు మృతిచెందగా మరికొందరు క్షతగాత్రులయ్యారు. ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అక్కడ సాక్షుల విచారణ జరుగుతోంది. ఈ దశలో దళిత బాధితుల సీహెచ్ గంగయ్య మరో ఐదుగురు హైకోర్టులో పిటిషన్ వేశారు. తమ సాక్ష్యాలను మూసివేస్తూ మే 19న ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి. సాక్ష్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

>> నాలు ప్రవేశించాయి. సోమవారం అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు,కర్ణాటకలో బెంగుళూరు, మహారాష్ట్రలో ముంబై వరకూ,తమిళనాడులో మిగిలిన భాగం,తెలంగాణాలో కొద్ది ప్రాంతం, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు,ఈశాన్య భారంతో త్రిపుర,నాగాలాండ్,అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయాలలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో అరేబియా సముద్రం,కర్ణాటకలో మిగిలిన ప్రాంతం, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతం, ఈశాన్య భారతంలో మిగిలిన ప్రాంతాలు,పశ్చిమ బెంగాల్ వరకూ రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా మే చివరి వారంలో రోహిణి కార్తె ప్రారంభమై జూన్ తొలివారం వరకూ కొనసాగుతోంది.ఆ సమయంలో గాడ్పుల ప్రభావం,వర్షాలు లేకపోవడంతో పంటలపై ప్రభావం చూపిన సందర్భాలున్నాయి. రుతుపవనాలు ఆలస్యమైతే మెట్ట పంటల సాగు,వరి నాడుమడులు పోసుకోవడంలో జాప్యం,మరోవైపు వడగాల్పుల తీవ్రత కొనసాగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు. ఈ ఏడాది అందుకు భిన్నంగా మేలో రాష్ట్రంలో రోజు ఎక్కడో ఒక చోట వర్షం కురుస్తుండటం, చివరి వారం రుతుపవనాలు రావడంతో ఖరీఫ్ పంటలు వేగంగా సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని వాతావరణ నిపుణులు వ్యాఖ్యానించారు. ఇక ఐఎండి సమాచారాన్ని అనుసరించి మహారాష్ట్ర, కర్ణాటక పరిసరాల్లో భూ ఉపరి తలంపై ఉన్న అల్పపీడనంగా బలహీనపడి మరట్వాడా పరిసరాల్లో కొనసాగుతోంది. ఇది మరింత బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా మారి తెలంగాణ,కోస్తాంధ్ర మీదుగా పశ్చిమ బంగాళాఖాతంలో ప్రవేశించనుంది. దీని ప్రభావంతో మంగళ లేదా బుధవారం పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. అది ఒడిశా తీరానికి ఆనుకొని ఉత్తర వాయువ్యంగా తర్వాత ఉత్తరంగా పయనిస్తుందని, ఈ ప్రభావంతో రుతుపవనాలు ఉత్తర కోస్తా,ఒడిశా మీదుగా తూర్పు భారతం వరకూ విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇంకా తూర్పు మధ్య అరేబియా సముద్రం నుంచి కొంకణ్,మరట్వాడా,తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకూ ఉపరితలద్రోణి విస్తరించింది. రుతుపవనాలు,ద్రోణి ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో ఎక్కువ చోట్ల వర్షాలు కురిసాయి. రానున్న మూడు రోజుల్లో కోస్తా,రాయలసీమల్లో పలు చోట్ల వర్షాలు,అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ,విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిందని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.



రండి... తరలిరండి...
"మహానాడు"కి
పసుపు సైన్యానికి పిలుపు...
మహానాడు
పబ్బాపురం, కడప మే 27,28,29 తేదీలలో
విచ్చేస్తున్న తెలుగుదేశంపార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు
స్వాగతం - సుస్వాగతం
పువ్వాడ వెంకట మల్లిఖార్జున
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం
బొండా ఉమామహేశ్వర్‌రావు
పాలిట్‌బ్యూరో సభ్యులు, ప్రభుత్వ విప్ & విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు




"మహానాడు"కి పసుపు సైన్యానికి పిలుపు...
రండి... తరలిరండి...
తెలుగు జాతి ఆత్మ గౌరవానికి
చిరునమా - తెలుగుదేశంపార్టీ...!
స్వర్గీయ నందమూరి తారక
రామారావు గారు స్థాపించిన
తెలుగుదేశంపార్టీ, అనతికాలంలోనే
అధికారం వైపు నడిపించిన
మహానాయకుడు అన్న
ఎన్టీఆర్ గారి జయంతి
సందర్భంగా
ఆయన సేవలను
స్మరించుకుంటూ...
మహానాడు
పబ్బాపురం, కడప మే 27,28,29 తేదీలలో
గౌ॥ శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు
గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు
గాజువాక నియోజకవర్గ టిడిపి నాయకులు,
కార్యకర్తలు, అభిమానులు

వార్త, కడప, బుధవారం 28, మే 2025

# గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్టు

## -13కిలోల గంజాయి స్వాధీనం

**.తొట్టంబేడు, మే 27 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మరియు అదనపు ఎస్పీ రవిమనోహరాచారి ఆదేశాల మేరకు పట్టణ డిఎస్పీ నరసింహామూర్తి పర్యవేక్షణలో ఈనెల 26న శ్రీకాళహస్తి టుటౌన్ సిఐ డి.నాగార్జునరెడ్డికి అందిన రహస్య సమాచారం మేరకు ఒరిస్సా రాష్ట్రం నుంచి తమిళనాడు రాష్ట్రం, అంబత్తూరు ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులు శ్రీకాళహస్తి శివార్లలో ఉన్న ఎంజిఎం ఆస్పత్రి సర్కిల్ వద్ద చెన్నై బస్సు కోసం ఎదురు చూస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. దీంతో మంగవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్పీ నరసింహామూర్తి వివరాలను వెల్లడించారు. గంజాయి అక్రమరవాణా సమాచారం అందుకున్న సిఐ నాగార్జునరెడ్డి వారి సిబ్బందితో వెంటనే అక్కడకు వెళ్ళి తమిళనాడుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్న ముగ్గురు యువకులను అరెస్టుచేసి వీరి నుంచి 13 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అరెస్టు చేయబడిన వారిలో సోలాపూర్, అంబత్తూరు చెన్నైకు చెందిన ఎం.మురళీ(22), చెన్నైలోని వెంకటాచలం వీధి అంబత్తూరు చెన్నైకు చెందిన జె.శ్యాంరాజ్(21), గంగై అమ్మన్ కోవిల్ వీధి సోలాపురం, అంబత్తూరు, చెన్నైకుచెందిన ఎం.సంజయ్‌కుమార్(22)లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని సంబందిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ వివరించారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈకేసులో ప్రత్యేక శ్రద్ద కనపర్చిన సిఐ డి.నాగార్జునరెడ్డి, ఎస్ఐ పార్థసారధి, సిబ్బంది బాలకృష్ణ, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, నందకుమార్, ప్రవీణ్, సుధాకర్, రేగాన్‌లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.



గంజాయి నిందితులను చూపుతున్న డిఎస్పీ, సిఐలు

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా తూర్పునకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 27,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా తూర్పుకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి నారంగీ(గౌహతి) వెళ్లే నెంబర్ 06559ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27నుంచి జూన్ 24వరకు ప్రతి మంగళవారం రాత్రి 11.40గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, శుక్రవారం తెల్లవారుజామున 5గంటలకు నారంగీ(గౌహతి) చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నారంగి నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06560ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 28 శనివారం తెల్లవారుజామున 5.30గంటలకు నారంగి(గౌహతి) నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 9.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గ మధ్యలో రాష్ట్రంలో రేణిగుంట, గూడూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలసలతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

హుబ్లీ-కతిహార్ ప్రత్యేక రైళ్లు :- హుబ్లీ నుంచి కతిహార్ వెళ్లే నెంబర్ 07325ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28నుంచిజూన్ 18వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు హుబ్లీ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కతిహార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కతిహార్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07326ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 21వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు కతిహార్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.50గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.

# రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఒకేసారి 10773 మందికి ఆన్‌లైన్ సర్టిఫికెట్లు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఐటీల్లో చదువుతున్న విద్యార్థులు ఒకేసారి 10773 ఆన్‌లైన్ సర్టిఫికేషన్లు సాధించి రికార్డు నెలకొల్పారు. జనవరి - ఏప్రిల్ రెండో సెమిస్టర్‌లో భాగంగా ఎన్‌పీటీఎల్ ఆన్‌లైన్ కోర్సులకు విద్యార్థులు హాజరై, ఈ సర్టిఫికేషన్లు సాధించారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులను ఆర్జీయూకేటీ ప్రోత్సహిస్తోంది. ఇంజినీరింగ్ మూడో ఏడాదిలో 2 ఎలెక్టివ్ కోర్సులు, నాలుగో ఏడాదిలో ఒక ఎలెక్టివ్ కోర్సును విద్యార్థులు పూర్తి చేశారు. నాలుగు ట్రిపుల్ ఐటీల నుంచి పలు కోర్సులకు మొత్తం 11755 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 10773 మంది సర్టిఫికేషన్లు సాధించారు. సర్టిఫైడ్ విద్యార్థుల్లో 80 శాతం మంది ఎలైట్, ఉన్నత స్థాయి సర్టిఫికెట్లు పొందారు. ఈ సర్టిఫికేషన్ కోర్సులను పూర్తి చేయడం వల్ల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆర్జీయూకేటీ కులపతి మధుమూర్తి రిజిస్ట్రార్ సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు.

# 'చిరుత'ను బంధించకుంటే ప్రమాదమే!

## - కాలినడక మార్గాలు, ఘాట్‌లో సంచారంపై భక్తుల్లో భయం

**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో శేషాచలంఅటవీప్రాంతం వీడి చిరుతలు దారితప్పి కాలినడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై సంచారంతో ప్రమాదకరంగా మారాయి. చిరుతలు ఎప్పుడైనా దారితప్పి జనావాసాల్లోకి వచ్చి ఒకసారి మనిషి రక్తం రుచిచూస్తే మళ్ళీ దాడిచేయడానికి సిద్ధంగా ఉండి మనిషి రక్తంకోసం వేటాడుతుందనేది అనుభవం ఉన్న అటవీశాఖ అధికారుల సమాచారం. ఇప్పుడు ఘాట్‌రోడ్లపై చిరుతలు సంచారంతో మళ్ళీ ఎటువైపు నుండి ఎప్పుడు ఎలా దాడిచేస్తుందనే భయం భక్తులను వణికిస్తోంది. సోమవారం రాత్రి 8గంటల ప్రాంతంలో దిగువఘాట్‌లో వినాయకుడిగుడి వద్ద ఏకంగా రైలింగ్‌గోడపై చిరుతకూర్చుని ఉండటం, వాహనాల వెలుగులకు, శబ్దాలకు చిరుత భయపడి గోడపై పరుగులుతీయడం జరిగింది. ఘాట్‌లో ఒంటరి చిరుతనా.లేక రెండు చిరుతలు సంచారం ఉందాఅనేది భక్తులను భయపెడుతోంది. గతంలోనే చిరుతలు కాలినడక మార్గాల్లో చిన్నారిని బలిగొనడం, మరో చిన్నారిబాబుపై దాడిచేయడం వంటి విషాదఘటనలు జరిగాయి. చిరుతలు కాలినడక మార్గాల్లోకి రాకుండా, ఘాట్‌లో సంచారంపై 7వ మైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు హైఅలెర్ట్‌జోన్‌గా ప్రకటించారు. 500 సిసి కెమెరాలతో బాటు డ్రోన్ కెమెరాలను వినియోగించి వాటి కదలికలను గమనిస్తున్నారు. ఇప్పుడు కొద్దిరోజులుగా ఒంటరి చిరుత కాలినడకమార్గంలో, ఘాట్‌లో సంచరిస్తుండటంతో చిరుతను బందించడం తప్ప మరో మార్గం లేదనేది భక్తులు ఆందోళన చెందుతున్నారు. భక్తులు గుంపుగా వెళ్ళేలా ,వీలైతే సాయంత్రం 6గంటల తరువాత ఘాట్‌లో ద్విచక్రవాహనదారులను నిలువరించాలని టిటిడి అధికారులు భావిస్తున్నారు. చిరుతపులులు, వన్యమృగాలు సంచారం తగ్గి, పరిస్థితులు చక్కబడే వరకు ఈ నిర్ణయాలు తీసుకోవాలనే చర్చ మొదలైంది.

# పనితీరు మెరుగుపరిచే దిశగా బదలీలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన సాధారణ బదిలీ ప్రక్రియను అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు అత్యున్నత వైద్యుల పనితీరు మెరుగుపరిచే దిశగా వినియోగించడానికి వైద్యారోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా బదిలీలకు సంబంధించి కొన్ని ప్రత్యేక సడలింపులకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని పొందిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు.వైద్యారోగ్య శాఖలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులు నిర్వహించడం, ఇందుకు సంబంధించిన కొన్ని క్లిష్టమైన అంశాలు, మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రత్యేక అవసరాల నేపథ్యంలో ఈనెల 15న బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన విధివిధానాల్లో శాఖ అవసరాల మేరకు 10 సడలింపులకు సంబంధించి తాము నేరుగా చేసిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారున్నారుప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు అన్ని విభాగాధిపతులతో బదిలీలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం ఈ సడలింపుల ప్రతిపాదన చేసినట్లు వివరించారు. రెండేళ్ల క్రితం సాధారణ బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం విడుదల చేసిన విధివిధానాల్ని సమగ్రంగా సమీక్షించి ఆశించిన ఫలితాలను సాధించే దిశగా ప్రస్తుత బదిలీల విషయంలో వినూత్న చర్యల్ని మంత్రిత్వ శాఖ చేపట్టనున్నట్లు వివరించారు క్షేత్ర స్థాయిలో రీజనల్ డైరెక్టర్లు, డిఎంహెచ్వోలు, డిసిహెచ్‌యస్‌ల కార్యాలయాలతో పాటు ప్రిన్సిపాళ్లు, ఆసుపత్రుల సూపరింటెండెంట్ల కార్యాలయాల్లో పలు సంవత్సరాలుగా పనిచేస్తున్న కింది స్థాయి పాలనా సిబ్బందిపై పలు అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీన్ని అరికట్టడానికి వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకున్నట్లు వివరించారు.. ఆర్థిక శాఖ విధానాల ప్రకారం ఒకే చోట ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలన్న నిబంధనను సడలిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన పాలనా సిబ్బందిని బదిలీ చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ రకమైన చర్య చేపట్టడం ఇదే మొదటిసారి అని ఉన్నతాధికారులు తెలిపారు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు వంటి పాలనా సహాయక సిబ్బంది స్థాన బలిమితో పలు సంవత్సరాలుగా పలు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నియమాల మేరకు వారు పనిచేయడంలేదని, వారి అలసత్వంతో పలు పాలనాపరమైన సమస్యలెదురవుతున్నాయని, ప్రతి పనికీ ధరను నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రధానమైన కోర్టు వ్యవహారాల్లో కూడ నిర్లక్ష్యంతో వ్యవహరించి ఇబ్బందికర పరిస్థితుల్ని కల్పిస్తున్నారని, సీనియర్ల ఆదేశాల్ని సైతం పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల్ని పలు విషయాల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారిని బదిలీ చేస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ ప్రస్తుత బదిలీ ప్రక్రియను వినియోగించనుంది. ఇటువంటి అక్రమాలతో పాలనా సామర్థం కుంటుపడడంతో పాటు మంత్రిత్వ శాఖ ప్రతిష్ట మసకబారే అవకాశమున్నందున ఈ చర్యను చేపట్టారు. వివిధ ఉద్యోగ సంఘాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సిబ్బందిని అదే స్టేషన్లోనే వేరొక కార్యాలయానికి బదిలీ చేస్తారు. పనితీరు ఆధారంగా ఉన్నత స్థాయి వైద్యుల బదిలీలుంటాయన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, అనుబంధ బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ స్పషాలిటీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో కలిపి 37 మంది సీనియర్ డాక్టర్లు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(ఏడిఎంఇ) స్థాయిలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు.

# ముందుగానే నైరుతి శుభపరిణామం : చంద్రబాబు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రం లోకి ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని సిఎం చంద్రబాబు సోమవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. చాలా ఏళ్ళ తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభపరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ అంచనాలు నిజం కావాలని... రైతులకు, రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నాను. వ్యవసాయాధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుంటాడు. అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సిఎం పేర్కొన్నారు. ఆపరేషన్ బుడమేరును వెంటనే అమలు చేయాలని, బుడమేరు ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 6.6.2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఐలాపురం కన్వెన్షన్ హాలులో జరుగుతుందని సిపిఎం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. బెజవాడ దు:ఖదాయనిగా పేరుగాంచిన బుడమేరు 2024 ఆగస్టు 30,31 సెప్టెంబరు మొదటి వారం తుఫాను ప్రభావంతో క్లౌడ్ బరెస్ట్ అయ్యి ఒక ప్రక్క కృష్ణానది, మరో పక్క మున్నేరు, పాలేరు, ఇంకో పక్క బుడమేరు పొంగి ప్రవహించి వరద పోటెత్తి అనేక గ్రామాలను, లక్షలాది ఎకరాల పంటతో పాటు విజయవాడను జలదిగ్భంధనం చేసాయి. ఎక్కడో ఎ.కొండూరు మండలం దుర్గం కొండల్లో పుట్టిన బుడమేరు మైలవరం-జి కొండూరు-వెలగలేరు-విజయవాడ-ఎనికేపాడు-కంకిపాడు-నందివాడ-గుడివాడ-కొల్లేరు వరకు అతలాకుతలం చేసింది. మైలవరం నియోజక వర్గంలో అనేక గ్రామాలు కనీవినీ ఎరుగని రీతిలో వరదతాకిడికి గురయ్యాయి. విజయవాడ దిగువ భాగంలో డెల్టాలో విజయవాడ రూరల్, కంకిపాడు-ఉంగుటూరు-నందివాడ-గుడివాడ వరకు విలయతాండవం చేసింది. విజయవాడ నగరంలో 32 డివిజన్లు ముంపుకు గురై వారం రోజుల పాటు జనజీవనం స్థంభించిపోయి, ప్రజలు నానా ఇక్కట్లు పడ్డారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 36 మంది మృత్యువాత పడ్డారు. ఇంత జరిగినా ఇప్పటికీ వేగవంతంగా బుడమేరు ముంపు నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధిష్ట ప్రణాళికలు రూపొందించక పోవడం భాధాకరం. ఇబ్రహీంపట్నం దగ్గరున్న డైవర్షన్ ఛానల్‌లో విటిపిఎస్ వేడినీరు ప్రవాహం కలుస్తుంది.





# అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవం

## ఏర్పాట్లు సమీక్షించిన స్పెషల్ సిఎస్ కృష్ణబాబు

**విశాఖపట్టణం, మే 27, ప్రభాతవార్త** విశాఖపట్టణం వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయ లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి యోగా దినోత్సవం గురించి, నిర్వహణ, ప్రపంచ రికార్డు సాధించేందుకు అనుసరించే విధానాల గురించి వివరించారని కృష్ణబాబు గుర్తు చేశారు. దీన్నిబట్టి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దానికి తగ్గట్టుగా సన్నద్ధం కావాలని హితవు పలికారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద స్రెచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. బారికేడింగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయూష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలించారు. జూన్ 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం... జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయించాలని,

ఈ ప్రక్రియను పక్కాగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులను, నర్సింగ్ కళాశాల విద్యార్థులను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికులతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారుల మధ్య వాగ్వాదం

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలుశాఖల అధికారులతో ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వాగ్వాదపడ్డారు. ఇందుకు ప్రతిగా డిఇఇ కరీముల్లా కూడా తమ ఇంజనీరింగ్‌శాఖ పనితీరులను ఎలా విమర్శిస్తున్నారంటూ ప్రతిదాడికి దిగారు. తుదకు చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వాగ్వాదాలను సరిదిద్దారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. సభలో 78 అంశాలతో ప్రవేశపెట్టిన ఎజెండాపై దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిగాయి. పలు అంశాలపై వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్, జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, టిడిపి కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రామయ్య, జనసేన కౌన్సిలర్ కొలగాని రాము, పందుల రోశయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు ప్రసంగించారు. ప్రతిపక్ష కౌన్సిలర్ మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని పాలకపక్షం ఏకపక్ష నిర్ణయాలు, సింగిల్ టెండర్ విధానాలతో కౌన్సిలర్లకు తెలియజేయకుండా నామినేషన్ పద్ధతిన టిడిపికాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని, వార్డుల్లో జరిగే పనులపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవటం వలన అవినీతి జరిగేందుకు అవకాశాలు కల్పించినట్లు అవుతుందని ఆరోపించారు. రెండు బోరు పంపుల రిపేర్లకు రూ.99 వేలకు టెండర్ పిలిచారని, కాంట్రాక్టర్ రూ.88 వేలకు చేస్తామనిటెండర్ వేశారని దీన్నిబట్టి మరమ్మతుల పేరుతో ఎంత మొత్తంలో అవినీతి జరుగుతుందో గమనించవచ్చునన్నారు. అలాగే రెండు నెలల క్రితం బడ్జెట్ సమావేశంలో రూ.9 కోట్ల ప్రతిపాదనలు కౌన్సిల్‌లో ఆమోదించటం జరిగిందని ఇంత వరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో డిఇఇతోగొడవపడుతున్న వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహార్, వివరిస్తున్న వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# మోటారుబైక్ ఢీకొని తిరుపతమ్మ మృతి

**కావలి (నెల్లూరు), మే 27, ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ(55) మోటారుసైకిల్ ఢీకొని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ ఈ నెల 24వ తేదీ ఉదయం తన ఇంటివద్ద నుండి అంగడికి నడుచుకుంటూ వెళుతుండగా ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన కొమ్మన శివకుమార్ తన మోటారుసైకిల్‌పై అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి నడిచి వెళుతున్న తిరుపతమ్మను ఢీకొనగా ఈ ప్రమాదంలో తిరుపతమ్మకు బలమైన గాయాలు తగలడం జరిగిందని తెలియచేశారు. తిరుపతమ్మను చికిత్స నిమిత్తం కావలిలోని డాక్టర్ ఆనంద్ హాస్పిటల్‌కు అక్కడినుండి నుండి మెరుగైన చికిత్స కోసం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌కు తిరిగి అక్కడినుంచి చెన్నైలోని బ్రెయిన్ అండ్ స్పైన్ హాస్పిటల్‌కు అక్కడి నుండి ఈ నెల 26వ తేది నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ పెద్ద కుమారుడైన వెంకట్రావు ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే స్టేషన్‌లో మృతిచెందిన బాలుని కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.. డిఆర్ఎంకు సిపిఐ వినతి



డిఆర్ఎం గుప్తాకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ ప్రతినిధి బృందం

**గుంతకల్లు రైల్వే,మే 27,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాలుని కుటుంబానికి రైల్వే చట్టప్రకారం రావలసిన పరిహారాన్ని తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాకు వినతిపత్రం సమర్పించింది. కర్నూలు నగరానికి చెందిన ఎన్ఆర్‌పేట నివాసితులు వెంకటేశ్వర్లు కుటుంబం రామేశ్వరంకు వెళ్లేందుకు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో రైలు కోసం 7వ నంబర్ ప్లాట్ ఫాంపై వేచి ఉండగా వారి కుమారుడు మణికంఠ పడుకొని ఉన్న సమయంలో స్టేషన్ పై కప్పు పెచ్చులూడి బాలుని తలపైన పడడంతో మృతిచెందిన విషయమై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, సిపిఐ ప్రతినిధి బృందం మంగళవారం సా నిక డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కలిసి ప్రయాణికుల, రైల్వే వినియోగదారుల సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లింది. బాలుని కుటుంబానికి రైల్వే చట్ట ప్రకారం రావాల్సిన రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు బాధిత కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజానాట్య మండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తాం : డిఆర్ఎం గుప్తా బాలుని మృతి దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. రైల్వే చట్ట ప్రకారం అందించవలసిన పరిహారం విషయాలపై రైల్వే బోర్డుకు నివేదికను పంపామని తెలిపారు.

# హెచ్‌సిఎ పెద్దల అక్రమాలు నిజమే

## గోల్‌మాల్‌పై సర్కారుకు అందిన విజిలెన్స్ నివేదిక

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలపై విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తన నివేదికను మంగళవారం ప్రభుత్వానికి అందజేసింది. కాగా ఈ నివేదికలో ఐపిఎల్ జట్టు యాజమాన్యం హైదరాబాద్ సన్ రైజర్స్‌తో హెచ్‌సిఎ పెద్దలు కావాలనే విబేధాలు పెట్టుకుని బ్లాక్ మెయిల్‌కు పాల్పడినట్లు వున్నట్లు సమాచారం. హెచ్‌సిఎతో విబేధాలు రావడంతో హైదరాబాద్ సన్ రైజర్స్ యాజమాన్యం వున్న పళంగా హైదరాబాద్‌ను వీడి మరో నగరానికి వెళ్లేందుకు సిద్ధపడడం తెలిసిందే. ఈ మేరకు హెచ్‌సిఎ రాసిన లేఖ బయటకు రావడం సంచలనం రేపింది. హైదరాబాద్ సన్ రైజర్స్ యాజమాన్యం లేఖ బయటకు రావడంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రంగంలో దిగి ఈ జట్టును ఏపికి రావాలని కోరడం గమనార్హం. నిబంధనల మేరకు పది శాతం టికెట్లు (3900 టికెట్లు) హెచ్‌సిఎకు ఉచితంగా అందజేస్తున్నా మరో పది శాతం టికెట్లు కూడా ఉచితంగా ఇవ్వాలని హెచ్‌సిఎ పెద్దలు బ్లాక్ మెయిల్ చేశారని, ఈ విషయంలో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు వ్యవహారశైలి తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిందని హైదరాబాద్ సన్ రైజర్స్ అధిపతి కావ్య మారన్ తన లేఖలో వెల్లడించారు. ఈ క్రమంలో ఉప్పల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా విఐపి గ్యాలరీకి తాళం వేశారని, ఇది తమను తీవ్ర అసౌకర్యానికి గురిచేసిందని కావ్య మారన్ తెలిపారు. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడంతో హెచ్‌సిఎ గోల్‌మాల్‌పై విచారణ చేయాలని సర్కారు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఆదేశించింది. సర్కారు రంగంలో దిగడంతో హెచ్‌సిఎ పెద్దలు వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగి హైదరాబాద్ సన్‌రైజర్స్‌తో రాజీ కుదుర్చుకున్నారు. మరోవైపు సర్కారు ఆదేశాల దరిమిలా ఈ విభాగం డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి హెచ్‌సిఎ అక్రమాలపై విచారణ చేసేందుకు ఉప్పల్ స్టేడియంను సందర్శించి, అక్కడి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సన్‌రైజర్స్ యాజమాన్యం తరపున కొందరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను కలిసి హెచ్‌సిఎ వల్ల తాము పడ్డ ఇబ్బందులను వివరించారు. వీటన్నింటి పై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కారుకు నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో ఏమున్నదనే విషయాలను అధికారులు వెల్లడించేందుకు నిరాకరించారు. అయితే హెచ్‌సిఎ అక్రమాలపై అనేక అంశాలు ఇందులో వున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఐపిఎల్ ఫ్రాంచైజ్ హైదరాబాద్ సన్ రైజర్స్‌తో హెచ్‌సిఎ ప్రవర్తన సరిగ్గా లేదని అందులో వుందని తెలిసింది. హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు అక్రమాలకు పాల్పడినట్లు ఆ నివేదికలో వుందని తెలిసింది. ఈ నివేదికపై సర్కారు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

### గాలి జనార్దన్ రెడ్డి బెంగళూరుకు తరలింపు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఓబుళాపురం గనుల వ్యవహారంలో ఏడేళ్ల జైలు శిక్షకు గురైన కర్నాటక బిజెపి ఎంఎల్ఏ గాలి జనార్దన్ రెడ్డిని బెంగళూరుకు తరలించారు. బెంగళూరులో గాలి జనార్దన్ రెడ్డిపై వున్న పెండింగ్ కేసుల విచారణ కోసం అక్కడి పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌కు వచ్చి పి టి వారంట్‌పై ఆయనను బెంగళూరుకు తరలించారు.

# జాగిలాల హ్యాండర్ల మొదటి మహిళగా..



సైన్యంలోనూ మహిళలు సత్తా చాటుతున్నారనడానికి నిదర్శనం అస్సాం రైఫిల్స్‌కు చెందిన పి.వి.శ్రీలక్ష్మి. సరిహద్దు వెంబడి చొరబాట్లను నిరోధించడం, విద్రోహ శక్తులను అంతమొందించడం అసా రైఫిల్స్ ప్రధాన విధులు. ఈ పారామిలిటరీ దళంలో జాగిలాల హ్యాండ్లర్లుగా ఇప్పటిదాకా మగవాళ్లే ఉండగా, మొదటి మహిళగా శ్రీలక్ష్మి ఎంపికయ్యారు. శునకాల సైకాలజీ, క్షేత్రస్థాయిలో ఎత్తుగడల అడ్వాన్స్‌డ్ కోర్సులను పూర్తిచేసాకే ఈ బాధ్యతల్ని తీసుకున్నారీమె. మున్ముందు మరింత మంది శ్రీలక్ష్మి బాటలో నడవనున్నారని అధికారులు చెబుతున్నారు.

# అలసినప్పుడు 'న్యాపుచీనో'

మధ్యాహ్నం ఓ చిన్న కునుకు తీస్తే... రెట్టింపు ఉత్సాహంతో పనులు పూర్తిచేస్తాం. ఇంట్లో ఉంటే వాళ్లకైతే ఇది సాధ్యం. మరి ఉద్యోగాల్లో ఉన్నవారికి ఎలా? అలా అని ముంచుకొస్తున్న నిద్రను నియంత్రిస్తే... చేసే ధ్యాస లేక, ఒత్తిడి ఎక్కువై... పనిలో నాణ్యత తగ్గిపోతుంది. కొన్నిసార్లైతే అనుకున్న సమయానికి పూర్తిచేయలేం కూడా. అందుకే ఓ 'న్యాపుచీనో' వేస్తే మంచిదంటున్నారు నిపుణులు. అంటే కాఫీ, నిద్ర. నిద్రొచ్చేటప్పుడు కాఫీ తాగండి. తర్వాత 15-20 నిమిషాలు నిద్రపోండి. దీన్నే న్యాపుచీనో అంటారు. ఇది కూడా పవర్ న్యాప్ లాంటిదే.



కాకపోతే కాఫీ అదనం. మన శరీరంలోని అడెనోసిన్ అలసటకు కారణం. నిద్ర దీని స్థాయుల్ని తగ్గిస్తుంది. మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది. అయితే నిద్రకు ముందే కాఫీ తాగుతాం... కాబట్టి లేచాక ఉంటే కెఫిన్ పనిచేయడం మొదలవుతుంది. ఇది తాజాదనాన్నిచ్చి... పని మరింత చురుగ్గా చేసేందుకు తోడ్పడుతుందట. దాంతో మీరు అలర్ట్, ఫోకస్ మోడ్‌లోకి వెళ్లిపోవచ్చు. మధ్యాహ్నం వేళ, చదువుకుని అలసిపోయినప్పుడు, డ్రైవింగ్‌కి ముందు ఓ న్యాపుచీనో వేస్తే... మరింత ఉత్సాహంతో పని చేయొచ్చట. నచ్చితే ప్రయత్నించండి.

## చెలి చిట్కా

- బెండకాయకూర కరకరలాడు తుండా లంటే ముందురోజు రాత్రి బెండ కాయలను తరిగి వుంచు కొని మర్నాడు కూర చేయండి.
- ఉడకబెట్టిన పొట్టు తీసిన ఆలుగడ్డలు నల్లబడ కుండా వుండాలంటే నల్లటి ఉప్పు నీటిలో ఉంచండి.

# అందాల రాణి.. మహిళా సాధికారత కోసం..

హైదరాబాద్‌లో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్లో ట్రినిడాడ్‌టొబాగోకు ప్రాధాన్యతనిస్తోంది అనాలైతే నాన్టన్. వృత్తిరీత్యా జియోటెక్నికల్ సివిల్ ఇంజినీర్ అయిన 26 ఏళ్ల ఈ బ్యూటీ... తన లక్ష్యం సామాజిక సమస్యలపై పోరాటమని, ముఖ్యంగా మహిళల్లో ఆరోగ్య చైతన్యం తీసుకురావాలనుకుంటున్నా అని చెబుతోంది. . అందాల పోటీలనగానే అందరూ శారీరక సౌందర్యం గురించి మాట్లాడతారు. కానీ, అంతకుమించి తెలివితేటలు, ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం, అంతులేని దయ ఉండాలంటే మరచిపోతారు.



ఇది మమ్మల్ని మేము నిరూపించుకునే వేదిక మాత్రమే కాదు... వివిధ సామాజిక సమస్యల పోరాటంలో ఆలోచనలు పంచుకునేందుకు బలమైన నెట్‌వర్క్ కూడా. నా పరిధిని విస్తృతం చేసుకునేందుకు, వినూత్న ఆలోచనలను గుర్తించేందుకు ఇది చక్కగా ఉపయోగపడుతుంది. శాంటాక్రూజ్‌లోని పాక్స్‌వేల్ మా స్వస్థలం. మాది పెద్ద కుటుంబం. ఎనిమిది మంది పిల్లల్లో నేనే మొదటిదాన్ని. నాకంటే చిన్నవాళ్లయిన వారందరికీ నన్ను ఆదర్శంగా చూపించేవారు. అందుకే, చదువు, ఆటల్లోనే కాదు, సామాజిక సేవ, ఫిట్‌నెస్, కెరియర్... ఇలా అన్నింటిలోనూ మేటిగా నిలబడాలని భావించేదాన్ని. స్కూలింగ్ పూర్తిచేసుకున్నాక యూకేలో యూనివర్సిటీ ఆఫ్ బాత్ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ అందుకున్నారు. ఎర్త్ ఇన్వెస్టిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్‌లో జియోటెక్నికల్ సివిల్ ఇంజినీరింగ్‌గా పనిచేస్తున్నది. పురుషాధిక్యత కలిగిన స్టెమ్ రంగంలో, ముందుకు సాగడానికీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా. వాటన్నింటినీ ఆత్మవిశ్వాసంతో అధిగమించా. మిస్ వరల్డ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రకటన అనుకోకుండా చూశా. ప్రతి దశలో ఉన్న పోటీలు, ఈ సంస్థ ఉద్దేశం తెలిశాక ప్రయత్నించకుండా ఉండలేకపోయా.

**మహిళలకు ఉచితం...**

స్వచ్ఛంద సేవతో సమాజానికి నావంతు తిరిగివ్వడాన్ని ఇష్టపడతా. అలా పెద్ద స్థాయిలో సేవ చేసే మార్గంగా ఈ ఆలోచనా. అందుకే, మనసులో ఎన్నో భయాలు ఉన్నా సరే... నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకొచ్చి ఈ పోటీల్లో పాల్గొన్నా.. ఆడిషన్‌కి వెళ్లినప్పుడు అక్కడ ఉన్నవారంతా హైహీల్స్. మేకప్ చాలా గ్లామర్ ఉన్నారు. నేను మాత్రం నేచురల్ హెయిర్, మేకప్‌తో హాజరయ్యా. అర్హత సాధిస్తానా అనుకున్నా కానీ, నా ప్రతిభతో ముందుకు దూసుకుపోయా. ఈ పోటీల్లో ఫిట్‌నెస్‌లో ఏరియల్స్ స్కిల్స్‌లో నా ప్రతిభ, 'సిస్టర్ స్ట్రాంగ్' పేరుతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ప్రాజెక్టులు ప్రభావం చూపించాయి. ఇందులో భాగంగా మహిళలకు ఉచితంగా ఫిట్‌నెస్, క్రీడల్లో శిక్షణ, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో రగ్బీ కోచింగ్ సెషన్‌లు నిర్వహించా. ఓ పక్క ఉద్యోగం చేస్తూ, వారాంతంలో ఫిట్‌నెస్ సెషన్‌లు నిర్వహిస్తూనే మోడలింగ్‌లోనూ నైపుణ్యాలు అలవర్చుకుని మరీ మిస్‌వరల్డ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో కిరీటం అందిపుచ్చుకున్నా. ఇక, భవిష్యత్తులోనూ మా దేశంలో మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించేలా చైతన్యం తీసుకురావాలనుకుంటున్నా. బ్యూటీవిత్ ఎ పర్పస్‌లో భాగంగా 'ది రిప్పల్ ఫెక్ట్' పేరుతో ఆటల ద్వారా సస్టెయినబిలిటీనీ, మహిళా సాధికారతనీ ప్రోత్సహిస్తున్నాను. ఈ పోటీలకోసం తెలంగాణ సందర్శించడం ఓ అద్భుతమైన అనుభూతి. చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్ చూసి ఆశ్చర్యపోయా. ఇక్కడ చరిత్రాత్మక నిర్మాణాలు వాటి ఆర్కిటెక్చర్ నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి.

# ఆమ్‌చూర్ పౌడర్



కూరలు, చిరుతిళ్లలో ఆమ్‌చూర్ పౌడర్ వాడుతాం. కొన్నిసార్లు చారులో కూడా చింతపండు లేదా నిమ్మ రసానికి బదులు దీన్నే వేస్తాం. సమోసా చాట్, శాండ్విచ్లోనూ ఇదుండాల్సిందే! ఆ రుచి అలాంటిది. ఇంత ముఖ్యమైన ఆమ్‌చూర్ పౌడర్ కొనకుండా ఇంట్లోనే చేసుకుంటే ఇంకెంత బాగుంటుంది కదూ?! ఇదేదో పెద్ద ప్రహసనం అనుకుంటున్నారా.. ఊహూ, చాలా తేలిగ్గా చేసేయొచ్చు. దీనికి పచ్చి మామిడికాయలు, కాస్తంత ఉప్పు ఉంటే చాలు. కాయలు మాత్రం చాలా పుల్లగా ఉండేవాటిని ఎంచుకోవాలి. నాలుగు కాయలకు అర చెంచా ఉప్పు పడుతుంది. మామిడికాయలను కడిగి, చెక్కు తీసి.. ఒక అర గంటసేపు నీళ్లలో ఉంచాలి. లేకుంటే రంగు మారి, నల్లగా అవుతాయి. బయటకు తీసి, తుడిచి.. చిప్స్ కటర్‌తో స్లైసులుగా కోయాలి. అవి సన్నగా ఉండాలి. లేదంటే సరిగ్గా ఎండవు. అన్నీ అయ్యాక శుభ్రమైన వస్త్రం మీద పరచి... పగలు ఎండలో, రాత్రి లోనికి తెచ్చి ఫ్యాన్ కింద ఎండబెట్టాలి. ఇలా మూడు రోజులు చేయాలి. వీటికి ఉప్పు జతచేసి, గ్రైండ్ చేయాలి. చాలా మెత్తగా ఉండాలి కనుక.. జల్లెడపట్టి, మళ్లీ గ్రైండ్ చేయాలి. ఈ ఆమూర్ పౌడర్ తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రంచేస్తే.. ఆరు నెలలు నిల్వ ఉంటుంది.

# అడుగేయడమే ఆట


వేసవి సెలవుల్లో పిల్లలకు ఆడింది ఆట, పాడింది పాట. ఎండరా... బయటికి వెళ్లొద్దన్నా వినకుండా ఆటలంటూ పరుగెడతారు. ఇంట్లోనే ఉంచాలంటే ఈ ఆటను ప్రయత్నించండి. మూడు వరుసల్లో పాదాలు, చేతి గుర్తులు మార్చి మార్చి ఉంటాయి. వాటి ఆధారంగా పిల్లలు ముందుకు సాగాలి. ఒక పాదం ఉండాల్సిన చోట రెండు పాదాలు పెట్టినా... కుడిచేతి స్థానంలో ఎడమ చేతిని ఉంచినా... ఇలా ఎక్కడ తప్పుచేసినా ఆట ఆగిపోతుంది. మళ్లీ మొదటినుంచి రావాలి. ఒక్కరు లేదా ఎందరున్నా దీన్ని ఆడొచ్చు. పొరపాటు చేయకుండా ఎవరు ముగిస్తే వాళ్లే విజేత చార్ట్స్, కాగితాలతో సొంతంగా ప్రయత్నించొచ్చు. అంత ఓపిక లేదంటే ఆన్‌లైన్‌లో వెతికేయండి... హ్యాండ్ అండ్ ఫీట్ మ్యాట్లు, కటింగ్స్ రెడీగా దొరికేస్తున్నాయి. వాటినైనా తెప్పించుకోవచ్చు. టైంపాస్ గానే భావించకండి. ఇదో మంచి వ్యాయామం కూడా: బ్యాలెన్సింగ్, మోటార్స్కిల్స్, కళ్లు శరీరం సమన్వయం, ఫోకస్ పెరగడం వంటి ఎన్నో ప్రయోజనాలూ ఉన్నాయి. ఈ సెలవుల్లో ప్రయత్నించి చూడండి.





# మొహాన్ని మెరిపిస్తాయి !

చర్మం ప్రకాశవంతంగా మారడానికి.. ముఖవర్చస్సు మరింతగా ఇనుమడించడానికి ఫేషియల్స్ వేసుకోవడం సహజం అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా వేసుకుంటూ ఉండాలి. అయితే ఫేస్ పీల్స్ అనగానే.. పార్లర్‌కే వెళ్లక్కర్లేదు. ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలను ఉపయోగించే అద్భుతమైన ఫేస్ పీల్స్ తయారుచేసుకుని, ముఖానికి వేసుకోవచ్చు. మరి, ఆ పదార్థాలేంటి తెలుసుకుందాం..



**కీరాదోస..** అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో కోడిగుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస.. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతో పాటు ముడతలు, సన్నని గీతలు వంటివి కూడా తగ్గుముఖం పట్టేలా చేస్తుంది.

**ఫైనాపిల్ /బొప్పాయి..** అరకప్పు ఫైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత అందులో అరచెంచా ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచుకోవాలి.



**ఓట్స్‌తో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానినన ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉండే బ్లాక్‌హెడ్స్ సులభంగా తొలగిపోతాయి.

**అవకాడోతో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిసాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ చర్మంలోని తేమని అధిక సమయ నిలిపి ఉంచడానికి బాగా తోడ్పడుతుంది. ఫేస్ పీల్స్ వేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ విధిగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ సమస్య బారిన పడే అవకాశాలు ఎక్కువ.

# ఆఫీసులో మాట్లాడాలా వద్దా?

**ఒకరితో మరొకరు మాట్లాడటం, అభిప్రాయాలు పంచుకోవడం.. లాంటి సోషల్ ఇంటరాక్షన్ ఆఫీసులోనే కాదు,** రోజువారీ ప్రక్రియలోనూ అవసరమే. అయితే దానికీ కొన్ని పరిమితులు ఉంటాయి. కొత్తగా కాలేజీ నుంచి ఆఫీసులోకి అడుగుపెట్టారు. కాబట్టి, అక్కడి సీరియస్ వాతావరణం మీకు ఇంకా అలవాటు కాలేదేమో!



సాధారణంగా సంస్థలు తమ ఉద్యోగుల ఉత్పాదకత పెంచాలి అనుకుంటాయి. ఇక సీనియర్లు కొత్తతరం త్వరగా నేర్చుకుని పని అందుకోవాలని కోరుకుంటారు. ఇది ఎక్కడైనా సహజమే! పరిచయం పెంచుకోవాలన్న తాపత్రయంలో మరీ ఎక్కువ సమయం గడిపేస్తున్నారేమో గమనించుకోండి. అలాంటప్పుడు మీపై సమయం వృథా చేస్తోందన్న దురభిప్రాయం కలగడం మామూలే. రోజంతా సీట్లోనే ఉండమని ఎవరూ అనరు. అలాగని అస్తమానూ మాటలతో గడిపేస్తాను అన్నా ఊరుకోరు. కాబట్టి, అమ్మాయైనా అబ్బాయైనా ఎంతసేపు మాట్లాడుతున్నామన్న దానిపై పరిమితి పెట్టుకోవడం మేలు. ఇంకా కొత్త కాబట్టి, మీ ఉద్యోగ నైపుణ్యాలను పెంచుకోండి. పని వివరాలు తెలుసు కోవడం సందేహాలను నివృత్తి చేసు కోవడంపై ఎక్కువ దృష్టి పెట్టండి. ఎందుకంటే ఇప్పుడు మీరు ఉద్యోగి. ఆ ఉద్యోగ బాధ్యతలు, వాటిని నిర్వర్తించడంలో మీ పాత్రను అర్థం చేసుకుంటూ సాగండి. అప్పుడు ఏ సమస్యా ఉండదు. కొద్ది సమయమే మాట్లాడుతున్నా అంటారా.. అయితే పని ప్రాంతంలో జోకులు, సొంత విషయాలను పక్కన పెట్టేస్తే సరి. ఇంతరులకూ ఇబ్బంది ఉండదు.

# స్టీలు పాత్రలు మెరవాలంటే..

స్టీలు గిన్నెలు శుభ్రంగా ఉన్నప్పుడు తళతళ లాడుతూ ఎంత మంచి రూపాన్ని ఇస్తాయో, వాటి మీద గీతలు పడినా లేదా వాటిని సరిగ్గా శుభ్రం చేయకపోయినా పాత వాటిలా కనిపిస్తాయి. ముఖ్యంగా మనం రోజువారీ ఉపయోగించే స్టీలు గిన్నెలను శుభ్రం చేసే విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ వాటిని శుభ్రం చేయడమే కాకుండా కొత్తవాటిలా మెరిపించేం దుకు ఉపకరించే కొన్ని చిట్కాలు మీకోసం..



**సోప్వాటర్‌తో..** రోజువారీ ఉపయోగించే వస్తువులను శుభ్రం చేయడానికి కూడా ఓ పద్ధతి ఉంది. దీని ప్రకారం ముందుగా చల్లని నీళ్లతో ఆ పాత్రపై ఎలాంటి పదార్థాలు లేకుండా పైపైన కడిగేయాలి. తర్వాత మెత్తని స్పాంజ్‌తో గోరువెచ్చని నీళ్లలో కలిపిన సోప్ మిశ్రమాన్ని ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. ఒకవేళ స్టీల్‌పాత్రపై తొలగించేందుకు పదార్థాలు గట్టిగా అంటిపెట్టుకొని ఉంటే వాటిని స్టీల్ లేదా ఐరన్ స్క్రాబ్‌ను ఉపయోగించకూడదు. దీని కోసం నైలాన్ స్క్రాబ్ మాత్రమే ఉపయో గించాలి. ఫలితంగా పాత్రలపై ఎలాంటి గీతాలు పడకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే స్టీల్ గిన్నెలను శుభ్రం చేసిన తర్వాత వాటిని మెత్తని వస్త్రంతో తుడుచుకొని కాసేపు ఆరబెట్టాలి.

**టొమాటో కెచప్‌తో..** కొన్ని పాత్రలకు అడుగు భాగంలో రాగి పూత ఉంటుంది. ఇలాంటి పాత్రలకు ఒక్కటే కొత్తగా ఉంటే సరిపోదు.. రాగి కోటింగ్ కూడా కొత్తదానిలా మెరవాలి. వంటింట్లో అందుబాటులో ఉండే టొమాటో కెచప్ ఉపయోగిస్తే సరి. రాగి కోటింగ్ ఉన్న ప్రాంతంలో కెచప్‌ని అప్లై చేసి పది నిమిషాలు అలానే వదిలేయాలి. ఆ తర్వాత స్క్రాబ్‌తో వాటిని శుభ్రం చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

**మాడిపోయినప్పుడు..** సాధారణంగా స్టీల్ పాత్రలు మాడిపోయినప్పుడు బ్రౌన్ కలర్‌లో మరకలు పడడమే కాకుండా అవి పాత్రకు చాలా గట్టిగా అతుక్కుని ఉంటాయి. ఇలాంటి వాటిని తొలగించాలంటే ముందుగా ఆ పాత్రలో నీళ్లు పోసి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత రెండు చెంచాల బేకింగ్ సోడా వేయాలి. ఇలా చేయడం వల్ల పాత్రకు అంటుకున్న పదార్థాల అవశేషాలు సులభంగా తొలగిపోతాయి. తర్వాత నైలాన్ స్క్రాబ్లో మాడిపోయిన మరకలన్నీ పూర్తిగా వదిలిపోతాయి.

**వెనిగర్‌తో...** పాత్రల్లో పాలు నీళ్లు ఎక్కువగా మరిగించినప్పుడు లేదా పాలు ఎక్కువగా చేరడం వల్ల అడుగుభాగం అట్టకట్టినట్లుగా తయారవుతుంది. ఇలాంటప్పుడు మూడువంతుల నీళ్లలో 1/3 వంతు వెనిగర్ కలిపి ఆ మిశ్రమాన్ని పాత్రలో పోయాలి. తర్వాత కాసేపు కదపకుండా పక్కన పెట్టాలి. కొద్దిసేపటి తర్వాత వేడినీళ్లతో ఆ పాత్రని శుభ్రం చేయడం ద్వారా అడుగుభాగంలో చేరిన ఖనిజాలను పూర్తిగా తొలగించవచ్చు.

# పిలిస్తే పలికే జగన్నాథుడు

పాండవులను అవమానించాలనుకున్న దుర్యోధనుడు వారి వద్దకు దుర్వాసమునిని పంపాడు. శిష్యులతో సహా వెళ్లిని ముని తాము ఆకలితో వచ్చామని చెప్పాడు. అది విన్న ధర్మజుడు మీరాకతో మా పర్ణశాల పావనమైంది. స్నానంచేసి రండి, భోజనం సిద్ధం చేస్తా అన్నాడు. ఇందరికి ఎలా వడ్డిస్తాడో చూద్దాం అనుకున్నాడు దుర్వాసముని. అక్షయపాత్ర నుంచి రోజుకొక్కసారే ఆహారం లభిస్తుంది. ఇప్పుడేం చెయ్యాలి? అనుకుంది ద్రౌపది. భక్తితో కృష్ణుణ్ణి స్మరించి నిండుసభలో నన్ను దుశ్శాసనుడు అవమానించగా ఆదుకున్నావు! ఇప్పుడు మహర్షి గుణానికి అతిథ్యమివ్వడంలో భంగం కలగనివ్వకు కృష్ణ అంటూ వేడుకుంది. శ్రీకృష్ణుడు క్షణాల్లో ప్రత్యక్షమై, బాగా ఆకలిగా ఉంది. తినడానికి ఏమైనా ఇవ్వమ్మా అన్నాడు. నువ్వు కూడా నన్ను పరీక్షిస్తున్నావా? అంటూ బిక్కమొహం పెట్టి సమస్యను వివరించింది ద్రౌపది. కృష్ణుడు నవ్వి అక్షయపాత్రను తెమ్మని చెప్పాడు. అక్షయపాత్ర అడుగున అతుక్కుని ఉన్న మెతుకును చూపి దీనిని పెట్టామన్నాడు. ద్రౌపతి అలానే చేసింది. అది తిని, దుర్వాసుడు ఆశీర్వదించి వెళ్లాడు, దిగులుపడకు అన్నాడు. ముని బృందానికి అక్షయపాత్రలోంచి వడ్డించగా అందరూ తృప్తిగా తిన్నారు. కృష్ణుడి మహత్తుకు ద్రౌపదితో బాటు పాండవులంతా సంతోషించారు. భక్తుల పట్ల భగవంతుడికి ఎంత కరుణో చూడండి. పిలిచిన క్షణమే వచ్చి ఆదుకున్నాడు అన్నాడు దుర్వాసుడు తన శిష్యులతో.



ఆధ్యాత్మికం

# చక్కటి ప్రణాళిక అవసరం



పట్టు చిక్కాలంటే ప్రణాళిక అవసరం ఈ తరం మహిళలు ఇంటి నిర్వహణే కాదు ఆఫీసు బాధ్యతల్నీ ఆత్మవిశ్వాసంతో అందిపుచ్చుకుంటున్నారు. అయితే, ఇక్కడ రాణించాలంటే కొంత నేర్పరితనం, మరికొన్ని మెలకువలనూ అలవరుచుకోవాలి. అవేంటంటే..

- పనులు సమర్థంగా పూర్తి చేయాలంటే దాని మీద కచ్చితమైన అవగాహన ఉండాలి. అప్పుడే వాటిల్లో దేనికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలో అర్థమవుతుంది. చక్కటి ప్రణాళిక తెలుసుకోగలుగుతారు. పని ఒత్తిడిని తగ్గించుకోగలరు.
- . పని ప్రదేశంలో సానుకూల వాతావరణం లేకపోతే అది ఉత్పాదకత మీద ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. అందరినీ కలుపుకొని పోవడం, ఉద్యోగుల సమస్యలపైనా దృష్టిపెట్టడం, వెనకబడిన వారికి చేయూతనివ్వడం వంటివన్నీ మీకు బలాన్ని చేకూరుస్తాయి. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా మీతో కలిసి పనిచేయడానికి వారూ ఆసక్తి చూపుతారు. ఆ బృంద స్ఫూర్తి కెరియర్‌లో ముందుకు వెళ్లేందుకు సాయం చేస్తుంది.
- అందరికీ అన్నీ తెలిసి ఉండాలనేం లేదు. కానీ, ఎప్పటికప్పుడు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మరింత వేగంగా, సమర్థంగా పనిచేయొచ్చు. అనుభవజ్ఞుల సలహాలు, సూచనలను పాటించడం ద్వారా పనిని మెరుగుపరుచుకోవచ్చు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.